

Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



**విలేఖరులు కావలెను**

రాజమండ్రి, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.

మేనేజర్

విశాఖ సమాచారమ్

సెల్: 9100986584, 9553574250



RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 170 విశాఖపట్నం, 17 ఏప్రిల్ 2025 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00




# చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

**సింహాచలం, విశాఖ సమాచారమ్:** ఈ నెల 30న జరుగనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి చందనోత్సవ ఏర్పాట్లపై ఉన్నత స్థాయి బృందం బుధవారం సమీక్షించింది. దేవస్థానం కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, అనగాని సత్య ప్రసాద్, వంగలపూడి అనిత పాల్గొన్నారు. అలాగే ఆలయ అనువంశిక ధర్మకర్త, కేంద్రమాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాస రావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పంచకర్ల రమేశ్‌బాబు, పీవీజీఆర్ గణబాబు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు.

ఆలయ అభివృద్ధి, పంచ గ్రామాల సమస్య పరిష్కారంపై కూడా మంత్రులు సమీక్ష నిర్వ హించారు. చందనోత్సవం నిర్వహణతో పాటు భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధి కారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. మంత్రులతో కలిసి పూసపాటి అశోక్ గజపతి రాజు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా వీరంతా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఏపీకి ప్రత్యేక సాయం

**16వ ఆర్థిక సంఘం బృందానికి సీఎం చంద్రబాబు వినతి**

**రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, ప్రాధాన్యతలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్**

# ఇచ్చేలా చూడండి

*ఏపీ రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు.. ప్రణాళికలను వీడియో ద్వారా ప్రదర్శించి 16వ ఆర్థిక సంఘం బృందానికి సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను వివరించారు.*



**అమరావతి, విశాఖ సమాచారమ్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశలన్నీ 16వ ఆర్థిక సంఘంపైనే పెట్టుకుంది. ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. రాష్ట్ర విభజన, అప్పులు, రాజధాని లేకపోవడం, సేవా రంగం దూరం కావడం, ఉపాధి అంతంతమాత్రం కావడం, రెవెన్యూ లోటు, తుపానులు, విపత్తులు ఏపీని నష్ట పరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పనగారియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘం ఏపీకి వచ్చింది. 2026 జనవరి నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలులోకి వస్తాయి. ఏపీకి కేంద్ర నిధులు, ప్రత్యేక గ్రాంట్లు రావాలంటే ఆర్థిక సంఘం సిఫార్సులే ముఖ్యం. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు, మంత్రివర్గ సహచరులు, అధికారులతో ఆర్థిక సంఘం సమావేశమైంది. ఈ సందర్భంగా సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ఆర్థిక సంఘం సభ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు.

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు ఏర్పాటు చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి చంద్రబాబు వివరించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు వివరించారు. అలాగే విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను సిఎం చంద్రబాబు వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక సంఘాన్ని కోరారు. కేంద్రం తగు విధంగా కేటాయింపులు చేసేలా ప్రతిపాదనలు ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘాన్ని చంద్రబాబు కోరారు.

కాగా మంగళవారం రాత్రి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న 16వ ఆర్థిక సంఘం బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. ఫైనాన్స్ కమిషన్ బృందం రాష్ట్రంలో ఈ నెల 18వ తేదీ వరకు పర్యటించనుంది. విజయవాడ, తిరుపతి నగరాల్లో పర్యటించనుంది. కేంద్రం నుంచి ...(మిగతా 2లో)



# ఏపీలో రాజ్యసభ ఉప ఎన్నికకు ఈసీ షెడ్యూల్

**ఢిల్లీ:** ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈనెల 29 వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. 30న నామినేషన్ల పరిశీలన చేపడతారు. మే 2 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఎన్నిక నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు.

# వైసీపీ కార్పొరేటర్లు 58 మందికి విప్

**మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి**

**ఈ నెల19న మేయర్‌పై 'కూటమి' అవిశ్వాస తీర్మానం**

**అవిశ్వాసం వీగిపోతుందని వైసీపీ నేతల ధీమా**



**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** జీవీఎంసీలో బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానాన్ని కూటమి నేతలు పెట్టారని వైసీపీ నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో విశాఖ మేయర్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. 'జీవీఎంసీలో ...(మిగతా 2లో)



## ఇక రైళ్లలోనూ ఏటీఎం సేవలు

**ఇంటర్నెట్ డెస్క్ :** షాపింగ్ కాంప్లెక్స్‌లు, పెద్దపెద్ద కార్యాలయాల్లోనూ ఏటీఎం సేవలను చూస్తున్నాం. త్వరలో కదిలే ఏటీఎంలు కూడా రానున్నాయి. ప్రయాణికుల కోసం రైళ్లలోనూ ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా ఓ మార్గంలో వీటిని ప్రవేశపెట్టింది. సెంట్రల్ రైల్వే తొలిసారిగా ముంబయి–మన్మాడ్ పంచవటి ...(మిగతా 2లో)

# అమరావతిపై అపోహలు వద్దు

## మంత్రి నారాయణ



**అమరావతి, విశాఖ సమాచారం :** రాజధాని అమరావతిపై కొంతమంది లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతుల భూముల ధర నిలవాలన్నా.. పెరగాలన్నా స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని చెప్పారు. బుధవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. "విదేశాల నుంచి వచ్చి పరిశ్రమలు పెట్టాలంటే ఫ్లైట్ కనెక్టివిటీ ఉండాలి. అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం కట్టాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన. స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఎయిర్‌పోర్ట్ కోసం భూసేకరణ లేదా భూ సమీకరణ అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే అమరావతిలో పనులు ప్రారంభం అయ్యాయి. భూములిచ్చిన రైతు సోదరులకు ఎలాంటి అపోహలు వద్దు. ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేస్తాం. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తవుతుంది" అని పి.నారాయణ తెలిపారు.

# చికుబుకు రైలుకు 172 ఏళ్లు

**మూడు ఇంజిన్లతో తొలి రైలు**



**ఢిల్లీ:** దేశంలో నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు సేవలందిస్తోన్న భారతీయ రైల్వే కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టింది. 1853 ఏప్రిల్ 16న ముంబయి నుంచి ఠాణెకు మొదలైన ఈ రైలు దేశంలో తొలిసారి ప్యాసింజర్ రైలుగా చరిత్రలో నిలిచిపోయింది. నేటితో 172 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో వీటి ప్రారంభం గురించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తొలిరైలు మూడు ఇంజిన్లతో బయలుదేరిన విషయాన్ని గుర్తుచేశారు. '172 సంవత్సరాల క్రితం, 1853 ఏప్రిల్ 16న మూడు ఇంజిన్లతో కూడిన తొలి రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి ఠాణెకు ప్రయాణించింది. ఆ రోజు ముంబయిలో చరిత్రాత్మకమైంది. ఆ రోజు అక్కడ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మధ్యాహ్నం 3.35గంటలకు 14 కోచ్‌లతో కూడిన రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి ఠాణెకు ప్రయాణించింది. 21 తుపాకీలతో సెల్యూట్ చేశారు. ఆహ్వానం ఉన్న 400 మంది అందులో ...(మిగతా 2లో)

# బ్రాహ్మణుల అభివృద్ధికి అన్ని విధాలా చేయూత



**ఏలూరు, విశాఖ సమాచారమ్:** రాష్ట్రంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తూ, పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కొన్ని ప్రయోజక కార్యక్రమాలను చేపట్టాలని, వాటిని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వ సహకారం కూడా పొందాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం తీర్మానించింది. ఏలూరు నగరంలో అంబికా ఫ్లేవర్స్ ఆడిటోరియంలో సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సభలో సమాఖ్య నూతన అధ్యక్షుడిగా కోనూరు సతీష్ శర్మ ప్రమాణ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా, ప్రధాన సలహాదారుడిగా సతివాడ దుర్గాప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు ఉపాధ్యక్షుడిగా జి.వి.ఎస్. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి హెచ్‌కే మనోహర్‌రావు, కోశాధికారి, పులిపాక ప్రసాద్, ...(మిగతా 2లో)



# దేవి శ్రీప్రసాద్ మ్యూజికల్ నైట్ లేనట్టే!

**అనుమతి నిరాకరించిన విశాఖ పోలీసులు**

**విశాఖపట్నం, విశాఖ సమాచారం:** టాలీవుడ్ ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్‌కు విశాఖ పోలీసులు షాక్ ఇచ్చారు. ఇటీవల కాలంలో టాలీవుడ్‌కు చెందిన ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్లు మ్యూజికల్ కాన్సర్ట్ పేరుతో భారీ ప్రదర్శనలను నిర్వహిస్తున్నారు. దీని ద్వారా వచ్చిన డబ్బులను వివిధ సంస్థలు, ఆర్ఫన్ హోమ్స్‌కు విరాళం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ ఈ నెల 19న విశాఖపట్టణంలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్‌లో మ్యూజికల్ కాన్సర్ట్‌కు ప్లాన్ చేశారు. అయితే ఈ ప్రోగ్రాంకి విశాఖ పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదు. ...(మిగతా 2లో)

# దేవి శ్రీప్రసాద్ మ్యూజికల్ నైట్ లేనట్టే!

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా కారణాలతో అనుమతి ఇవ్వలేమన్న సీపీ శంకబ్రత బాగ్చి చెప్పారు. విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్‌లో ఇటీవల ఓ బాలుడు మునిగి చనిపోయాడు. ఈ ఘటన నేపథ్యంలో దేవీశ్రీ ప్రసాద్ ప్రోగ్రామ్ అనుమతి నిరాకరించినట్లు తెలుస్తోంది. నాలుగు సార్లు ప్రయత్నించినా విశాఖ పోలీసులు అనుమతులు ఇచ్చేందుకు ససేమీరా అంటున్నారు. అయితే ఈ షో కి సంబంధించి ఇప్పటికే పలు ఏర్పాట్లు చేశారు. పెద్ద మొత్తంలో ఆన్ లైన్‌లో టికెట్లను కూడా విక్రయించారు. ఈ పరిస్థితుల్లో పోలీసుల నుంచి అనుమతి రాకపోవడంతో దేవీశ్రీ ప్రసాద్ తో పాటు నిర్వాహకులు, టికెట్లు కొన్నవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో దేవి శ్రీ ప్రసాద్.. తన సంగీత కచేరిని వాయిదా వేస్తాడా? లేదా వేరే ప్రదేశానికి షిఫ్ట్ చేస్తాడా? అన్నది తెలియాల్సి ఉంది.

# చికుబుకు రైలుకు 172 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణించారు. సింధ్, సుల్తాన్, సాహెబ్ పేర్లు కలిగిన మూడు ఇంజిన్లతో రైలు ప్రారంభమైంది. 34 కి.మీ దూరాన్ని 1 గంట 15నిమిషాల్లో చేరుకుంది. అప్పటి నుంచి భారతీయ రైల్వే సేవలు అందిస్తూనే ఉంది" అని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తొలి రైలు వెళ్తున్న చిత్రంతోపాటు ఇటీవల దేశంలో నిర్మించిన మూడు అద్భుత రైల్వే వంతెనల ఫొటోలను ఆయన పోస్టు చేశారు.

# ఇక రైళ్లలోనూ ఏటీఎం సేవలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఏటీఎంను ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రతి రోజు నడిచే ఈ ఎక్స్‌ప్రెస్‌లో.. ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు చెందిన ఏటీఎంను ఏసీ ఛైర్‌కార్ కోచ్‌లో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరలో పూర్తి స్థాయిలో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా దీనిని ఏర్పాటు చేసినట్లు సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్వప్నిల్ నీలా వెల్లడించారు. కోచ్‌లో గతంలో తాత్కాలిక ప్యాంట్రీగా ఉపయోగించిన స్థలంలో ఈ ఏటీఎంను ఏర్పాటు చేశారు. రైలు కదులుతున్నప్పుడు భద్రత పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండటానికి దీనికి షట్టర్ డోర్‌ను కూడా అమర్చారు. ఇందుకు సంబంధించి కోచ్‌లో అవసరమైన మార్పులను మన్మాడ్ వర్క్‌షాప్‌లో చేపట్టినట్లు అధికారులు వివరించారు.

పంచవటి ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజూ ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ నుంచి మన్మాడ్ జంక్షన్ వరకూ వెళుతుంది. సుమారు 4.30 గంటల్లో గమ్యస్థానానికి చేరుకునే ఈ రైలు.. ఆ మార్గంలో కీలకమైంది. ఈ రైల్లో ప్రయోగాత్మకంగా ఏటీఎం సేవలను తీసుకొచ్చారు. త్వరలోనే మిగతా మార్గాల్లోని రైళ్లలోనూ ఏటీఎంలను ఏర్పాటు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# వైసీపీ కార్పొరేటర్లు 58 మందికి విప్

(మొదటి పేజీ తరువాయి)

బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానాన్ని కూటమి నేతలు పెట్టారు. బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి దించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ కార్పొరేటర్లపై గత నెల రోజుల నుంచి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. మా పార్టీ కార్పొరేటర్లకు విప్ జారీచేస్తున్నాం. 19వ తేదీన జరిగే అవిశ్వాస తీర్మానంలో పాల్గొనకూడదని విప్ జారీ చేస్తాం. అవిశ్వాస తీర్మానం వీగిపోయేందుకు సరిపడ బలం మాకు ఉంది. వైస్రాయ్ హోటల్ రాజకీయాలకు చంద్రబాబు స్వస్తి పలకాలి" అని పేర్కొన్నారు. మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ..'మహిళల మీద గౌరవంతో వైఎస్ జగన్.. నాకు మేయర్‌గా వకాశం కల్పించారు. బీసీ జనరల్ అయినా సరే యాదవ మహిళకు మేయర్‌గా అవకాశం ఇచ్చారు. యాదవులకు పెద్దపీట వేశారు. యాదవుల కోరిక మేరకు భవన నిర్మాణం కోసం 50 సెంట్లు స్థలాన్ని కేటాయించారు. కీలకమైన పదవులు యాదవులకు కట్టబెట్టారు. కుట్ర కుతంత్రాలతో యాదవ వర్గానికి చెందిన మహిళను పదవి నుంచి దించేయాలని చూడడం ఎంతవరకు సమంజసం. యాదవుల కన్నీరు మంచిది కాదంటూ గతంలో ఎమ్మెల్యే వంశీ చెప్పారు. ఇప్పుడు యాదవుల కన్నీరు వంశీకి కనిపించలేదా?. సోదర సమానుల్కెన పల్లా శ్రీనివాస్, వంశీ అవిశ్వాసాన్ని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సందర్భంలో ఆమె భావోద్వేగానికి గురయ్యారు. తన సామాజిక వర్గం నేతలే కుట్ర చేస్తున్నారని మేయర్ కంటతడి పెట్టుకున్నారు. తనపై అవిశ్వాసం వీగిపోతుంది. అవిశ్వాసం విగిపోయేందుకు కావల్సినంత బలం మాకు ఉంది. వైసీపీ కార్పొరేటర్లు 58 మందికి విప్ జారీచేస్తున్నామని తెలిపారు.

# ఏపీకి పత్యేక సాయం ఇచ్చేలా చూడండి

(మొదటి పేజీ తరువాయి)



రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అందాల్సిన సాయం వంటి కీలకమైన అంశాలపై చర్చించేందుకు ఫైనాన్స్ కమిషన్ బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సచివాలయంలో భేటీ అయ్యారు. సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఇతర అనేక అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత విజయవాడలో వివిధ పార్టీల ప్రతినిధులతో ఆర్థిక సంఘం సభ్యులు మాట్లాడారు. సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు.రాత్రి ఏడు గంటలకు విజయవాడలోని బెర్మ్ పార్కులో ముఖ్యమంత్రి ఇచ్చే డిన్నర్‌కు హాజరయ్యారు. రాత్రి పది గంటలకు విజయవాడ ఎయిర్ పోర్టు నుంచి తిరుపతికి బయలుదేరి వెళ్లారు. గురువారం మధ్యాహ్నం రెండున్నరకు స్థానిక ప్రజాప్రతినిధులతో 16వ ఆర్థిక సంఘం సభ్యులు సమావేశం అవుతారు. అనంతరం వాణిజ్య, వ్యాపారవర్గాలతో తిరుపతిలో సమావేశం నిర్వహిస్తారు. ఈ నెల 18న (శుక్రవారం) తెల్లవారుజామున వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు. అనంతరం ఈ బృందం ఢిల్లీకి బయలుదేరి వెళుతుంది. కాగా రాష్ట్రాలకు పంపిణీ చేసే వాటా శాతాన్ని పెంచేలా ఆర్థిక సంఘం సిఫార్సులు చేసే అవకాశం ఉంది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో కృషి

## జెడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికారులకు ఛైర్‌పర్సన్ సుభద్ర సూచన





**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేయాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య, విద్యాశాఖ, పంచాయతీరాజ్ పనులు, రూరల్ వాటర్ సప్లై, ఇరిగేషన్, రోడ్లు మరియు భవనాల శాఖ, తదితర అంశాలపై చర్చ జరిగింది. ఛైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ కు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై సూచనలు సలహాలు, సభ్యుల నుండి కోరారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగిన అనంతరం చేపడుతున్న తక్షణ సహాయ కార్యక్రమాల కంటే ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చేపడుతున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ముందుగా అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటనలో మృతి చెందిన ఎనిమిది మంది కార్మికుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అరకు ఎంపీ గుమ్మా తనుజారాణి, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్,



అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్ బాబు, రేగం మత్స్యలింగం, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి. వి. జి. కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు.

# అఫ్గాన్‌లో భారీ భూకంపం

**అఫ్గాన్:** ఆఫ్ఘనిస్తాన్ లో బుధవారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.9 గా గుర్తించారు. ఆఫ్గాన్‌లో సంభవించిన భూకంపం కారణంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీ సహా పరిసర ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చాయి. బుధవారం ఉదయం 4 గంటల 43 నిమిషాలకు భూకంపం సంభవించింది.

## ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రకంపనలు

ఆఫ్ఘనిస్తాన్ లోని హిందూపూర్ ప్రాంతంలో భూ ప్రకంపనలో వచ్చాయి. 75 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఢిల్లీ, జమ్మూకాశ్మీర్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల్లో తెల్లవారుజామున స్వల్ప భూకంపం సంభవించింది. అఫ్గాన్‌లో భూకంపం సంభవించిన అనంతరం భారత్‌లోని పలు ఉత్తరాది రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. జమ్మూకాశ్మీర్ లోని కిష్త్వార్ లో ఉదయం 5 గంటల 14 నిమిషాలకు భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 2.4గా గుర్తించారు. 5 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని తెలిపారు

# వాదాల కుంటలో బడి బాట ర్యాలీ

**గోపాలపురం, (వాదాలగుంట) విశాఖ సమాచారమ్ :-**బడిబాట ర్యాలీ నిర్వహణ 50 విద్యార్థులను బడిలో చేర్పించుట ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని హెచ్ఎం పుణ్యం రాజారత్నం అన్నారు . వాదాలకుంట -2 అంగన్వాడి సెంటర్లో ఉన్న10 విద్యార్థులను ప్రీ ప్రైమరీ సర్టిఫికెట్ తో ప్రాథమిక పాఠశాలలో చేర్పించినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు అంగన్వాడీ టీచర్స్ కే సుశీల , మేరీ సుశీల , వెంకటలక్ష్మి సహకారంతో సిఆర్పి కొయ్య నాగరాజు బడిబాట ర్యాలీ నిర్వహించారు అందరూ చదవాలి అందరూ ఎదగాలి ప్రభుత్వ విద్యను ఉచిత విద్య అని సర్కారు బడి పిల్లలు సత్తా గలిగిన పిల్లలని స్లొగన్స్ చెప్పుకుంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఐదేళ్లు నిండిన పిల్లలను అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు పోషక విలువలు కలిగిన మధ్యాహ్నం భోజనం యూనిఫామ్స్





బ్యాగ్స్ బుక్స్ బూట్లు ప్రతి విద్యార్థికి అందిస్తున్నారని స్మార్ట్ టీవీల ద్వారా ఇంగ్లీష్ మీడియం కూడా అందిస్తున్నారని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులను ప్రభుత్వ సమకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూణెం రాజారత్నం, కే.సత్యరమేష్. చాపల బాలు మహేంద్ర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేత



**కోటవురట్ల , విశాఖ సమాచారమ్:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదంలో మృతుల కుటుంబాలను హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. కైలాసపట్నానికి చెందిన పురంపాప, జి. గోవిందు, జి. వేణుబాబు, చౌడివాడ గ్రామానికి చెందిన యస్. బాబురావు,రాజుపేట గ్రామానికి దాడి రామలక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.15 లక్షల చొప్పున చెక్కులను మంత్రి అందజేశారు. మృతుల కుటుంబాల సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందన్నారు. మహేష్, బాలసాయి అనే పిల్లల విద్యాభవిష్యత్తును కూడా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. క్షతగాత్రులకు కూడా చెక్కులు అందజేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# బ్రాహ్మణుల అభివృద్ధికి అన్ని విధాలా చేయూత

(మొదటి పేజీ తరువాయి)

ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సభకు ప్రముఖ బీజేపీ నాయకురాలు డాక్టర్ సుహాసిని ఆనంద్ ప్రత్యేక అతిథిగా హాజరై మహిళా పురోభివృద్ధికి, వారి ఆర్థిక స్వావలంబనకు పలు సూచనలు వేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఖ్యాతి గడిచిన బ్రాహ్మణ సంఘాలకు, సేవలు అందిస్తున్న పలువురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. పురస్కారాలు అందుకున్న వారిలో విశాఖ సమాచారమ్ దినపత్రిక ప్రధాన సంపాదకులు సూరంపూడి వీరభద్రరావు, హర్కర శ్రీనివాస్, గుండ్లూరి దత్తత్రేయ శర్మ, గుండు రమనాథశాస్త్రి, బులుసు అపర్ణ, ఓరుగంటి వెంకటరమణ, శంకరమంచి సుబ్రహ్మణ్యశాస్త్రి, గామోజీ అపర్ణ తదితరులు ఉన్నారు. రాష్ట్రంలో గత 10 ఏళ్లలో బ్రాహ్మణుల ఆర్థిక స్థితిగతులు క్షీణించాయని , ఇటీవల కాలంలో కార్పొరేషన్ నుండి నిధులు నిలిచిపోయాయని, అర్చకులు, పురోహితులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, భార్యా భర్తలలో ఒకరికి పెన్షన్





తొలగించిన కారణంగా ఒక పూట మాత్రమే భోజనం చేయగలుగుతున్నారని, ఇటువంటి పరిస్థితుల నుండి వైదిక వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారికి అన్ని విధాల ప్రభుత్వ ఆర్థిక ఆరోగ్య సదుపాయాలు అందింప చేయాలని సమాఖ్య తీర్మానించింది. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలని కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్ కు జవసత్వాలు కలిగించాలని, మరికొన్ని పథకాలను ప్రవేశపెట్టాలని ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మడేటి చంటిని కోరారు.

బ్రాహ్మణ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణను కూడా కార్యవర్గం ఘనంగా సత్కరించి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసింది.

# హెలికాప్టర్ ఉదాంతం పై కోపైలట్‌ను ప్రశ్నించిన పోలీసులు

**ధర్మవరం, విశాఖ సమాచారం:** మాజీ సీఎం జగన్ ఈ నెల 8న రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద జరిగిన పరిణామాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఆ రోజు చోటుచేసుకున్న పరిణామాలపై వివరణ ఇచ్చేందుకు పైలట్, కోపైలట్ విచారణకు రావాల్సిందిగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. దీనిలో భాగంగా కోపైలట్ శ్రేయస్ జైన్ బుధవారం విచారణకు హాజరయ్యారు. శ్రీసత్యసాయి జిల్లా సీకేపల్లిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) కార్యాలయంలో ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, సీకేపల్లి సీఐ శ్రీధర్ కలిసి సుమారు నాలుగు గంటలపాటు శ్రేయస్ జైన్‌ను ప్రశ్నించారు. విచారణ పూర్తయ్యాక కోపైలట్ బెంగళూరు తిరిగి వెళ్లిపోయారు. తాము అడిగిన అన్ని ప్రశ్నలకు కోపైలట్ సమాధానం ఇచ్చారని సీఐ శ్రీధర్ తెలిపారు. సెలవులో ఉన్నందున పైలట్ అనిల్ కుమార్ విచారణకు హాజరుకాలేదని.. ఆయనకు మరోసారి నోటీసులు ఇవ్వనున్నట్లు సీఐ వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ ఇటీవల గ్రామానికి వచ్చారు. వైసీపీ ఆధ్వర్యంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అక్కడ దిగిన వెంటనే పార్టీ శ్రేణులు బారికేడ్లను తోసుకొని జగన్‌ను చుట్టుముట్టాయి. ఈ సందర్భంగా హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతిందని, ప్రభుత్వం, పోలీసుల భద్రతా వైఫల్యంతోనే జరిగిందని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. తమ అధినేత హెలికాప్టర్‌లో వెళ్లే పరిస్థితి లేక రోడ్డుమార్గాన వెళ్లారని చెప్పారు. దీంతో హెలిప్యాడ్ వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై నిగ్గు తేల్చేందుకు పోలీసులు పైలట్, కోపైలట్, కర్ణాటక రాష్ట్రం జక్కూరులోని నిర్వహణ సంస్థకు నోటీసులు అందజేశారు.



# మే 8న విశాఖలో 'తలసేమియా రన్'

**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** 'తలసేమియా రన్-వైజాగ్' కార్యక్రమాన్ని మే 8న సాయంత్రం 6 గంటలకు విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ లో నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. అన్ని వయసుల వారు వారి వారి శారీరక సామర్థ్యం ఆధారంగా 3, 5, 10 కిలోమీటర్ల కేటగిరీల్లో పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తిగలవారు సంబంధిత వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు.

# 23న ఎస్. జానకి సినీ సంగీత విభావరి

## - పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** పముఖ సినీ నేపథ్య గాయని ఎస్. జానకి 87 వ జన్మదినోత్సవాల్ని పురస్కరించుకొని ఈనెల 23 న ఎస్.జానకి సినీ సంగీత విభావరి జరగనుందని యాక్మి అధ్యక్షుడు ప్రతాప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ జయంతి చౌదరి క్రియేషన్స్, ఎమ్ వి ఆర్ ఈవెంట్స్, యాక్మి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 23 న మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఎస్. జానకి పాడిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు చెప్పారు.



# పౌష్ఠిక ఆహారమే బిడ్డకు క్షేమం

### జిల్లా స్థాయి పోషణ పక్వాడా

### గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేసిన అధికారులు




**అనకాపల్లి (విశాఖ సమాచారం బ్యూరో):-** పట్టణంలోని ఎస్.ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ నందు జిల్లాస్థాయి పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా జరిగింది. శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా మెడికల్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ చంద్రదేవ్, జిల్లా మహిళా సంక్షేమ శాఖ పిడి కే అనంతలక్ష్మి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగ శిరీష, నోడల్ ఆఫీసర్ ఎల్.సుజాత,అనకాపల్లి సిడిపిఓ ప్రభావతి, జిల్లా వన్ స్టాప్ ఎస్పై పి.రాములమ్మ పాల్గొన్నారు. ఈనెల 8 నుండి 22 వరకు నిర్వహించిన పోషణ పక్వాడలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం పట్టణం లో ఏర్పాటు చేశారు. గర్భం దాల్చిన స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పౌష్టికాహారం విషయమై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆశా వర్కర్లకు,అంగన్వాడీ టీచర్లకు, ఏఎన్ఎంలకు కూడా పలు సూచనలు చేశారు..



పిల్లలకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తగిన మోతాదులో అందించడం ద్వారా మెదడు మెరుగుపడుతుందన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు పలు వ్యాయామాలు చేయడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఎదుగుదలకు మేలని అన్నారు. బిడ్డకు తల్లి పాలు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. జిల్లా పిడి ప్రభావతి మాట్లాడుతూ ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్లు పౌష్ఠిక ఆహారం విషయమై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.. ఎస్ఐ పి.రాములమ్మ మాట్లాడుతూ గర్భం దాల్చిన స్త్రీలు ఒత్తిడి తగ్గించుకుని జీవించడం వలన బిడ్డ ఆరోగ్యం గా ఉంటుందన్నారు. అటువంటి వాతావరణం కుటుంబ సభ్యులు గర్భిణీ స్త్రీలకు కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో పని ఒత్తిడి లో పిల్లలతో సమయాన్ని గడపలేని పరిస్థితులు తల్లిదండ్రులకు నెలకొంటున్నాయని దాని ద్వారా విద్యార్థులు సమాజంలో పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ వారి జీవితాలను తప్పుతోవ పట్టించుకుంటున్నా రన్నారు. తల్లితండ్రులు కుదిరినంత సమయం పిల్లలతో గడపడం మంచిదన్నారు. అలాగే శక్తి యాప్ యొక్క ప్రయోజనాలను వివరించారు. ఫోక్సో చట్టం గురించి అలాగే బాల్య వివాహల వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివరించారు.ప్రజలకు ఏటువంటి సమస్యలు ఎదురైనా పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచనల మేరకు ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటామని ఆమె తెలిపారు. . ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పద్మకళ, సీనియర్ అసిస్టెంట్ ఎమ్.డి మొహద్దిన్, డిస్టిక్ కో ఆర్డినేటర్ వై రాజు, కిరణ్, జ్యోతి, డీసీబీ సిబ్బంది, ఓఎస్సి సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు, తదితరులు పాల్గొన్నారు.




**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. CAMC-PA-VSKP-DVD-VZM-RGDA, తేదీ. 10.04.2025

పని పేరు: వాల్తేరు డివిజన్‌లో విశాఖపట్నం, దువ్వాడ, సింహాచలం, కొత్తవలస జంక్షన్, విజయనగరం మరియు రాయగడ స్టేషన్లు వద్ద ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించి LED ఆధారిత కోచ్ ఇండికేషన్, రైలు ఇండికేషన్ బోర్డులు, పబ్లిక్ అడ్రసు సిస్టమ్ యొక్క ఏర్పాటునకు సమగ్ర వార్షిక నిర్వహణ కాంట్రాక్టు 1 (ఒక) సంవత్సరం నిర్వర్తించుట.

ప్రకటిత విలువ: ₹16,79,014.00,

బయానా: ₹33,600/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,360/-.

పూర్తి చేయు కాలం: 12 నెలలు, బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 17.04.2025.

టెండరు ముగింపు తేదీ & సమయం: 01.05.2025న 1700 గంటలకు.

టెండరు డాక్యుమెంట్లు & పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్ www.ireps.gov.in.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), వాల్తేరు

PR-40/Q/25-26


## పారిశ్రామికంగా

# జిల్లా అభివృద్ధికి చర్యలు

### పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించాలి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్






**అనకాపల్లి,(విశాఖ సమాచారం బ్యూరో):-** జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏక గవాక్ష విధానం క్రింద ఈ జిల్లా ఏర్పడినప్పుడు నుండి ఇప్పటివరకు 2,1,77 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగ వాటిలో 2,077 ధరఖాస్తులను అమోదించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల అనుమతులు యొక్క వివరాలను వివిధ శాఖల అధికారుల తో మాట్లాడి నిర్ణిత సమయంలో అమోదించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 2024 అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 196 పరిశ్రమలకు గాను 160 పరిశ్రమలకు తనిఖీలు చేయడం జరిగిందని, తనిఖీలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ పరిశ్రమలకు 420 పని తిరు మెరుగుదల సూచనలను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఏ పి ఐ ఐ సి ) వారు నూతనంగా మంజూరు చేయు బోవు స్థలాల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ సమావేశంలో అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్.అయిషా, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆది శేషు, ఎ.పి.ఐ.ఐ.సి జి .ఎమ్. ఎస్ నరసింహారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. ముకుందా రావు, జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో రోడ్ భద్రత అవగాహనా కార్యక్రమం




**మాకవరపాలెం (విశాఖ సమాచారం):-** మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సిసి మరియు ఎన్ ఎస్ ఎస్ మరియు ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ సంయుక్తంగా రోడ్ భద్రతా మరియు పాటించవలసిన నిబంధనలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్సిసి ఆఫీసర్ డా. వి హరికిరణ్ అద్వర్యం లో ముఖ్య అతిధిగా నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ శ్రీమతి ఎల్. రేవంతమ్మ, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ డి. దామోదర నాయుడు , కళాశాల ప్రినిసిపాల్ డా. సి. మోహన్ రావు మరియు వైస్ ప్రినిపాల్ డా. ఆర్ ప్రసాద్ రావు విచ్చేసారు.నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ శ్రీమతి ఎల్. రేవంతమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తరువాత వాహనాలు నడపాలనుకొనేవారు సంబంధిత శాఖ నుంచి వాహనం నడపడానికి సరిపడు అర్హతలు ఉన్నట్లు గా ధ్రువ పత్రం పొందాలి అలాగే ప్రతీ ఒక్కరు శిరస్త్రాణం విధిగా ధరించి వాహనాలను నడపాలని, భద్రతా నియమాలు పాటించాలని చూచించారు. మీరు సరైన ధ్రువ పత్రాలు, వాహనం నడిపే అర్హత లేకుండా వాహనాలు నడిపి మీతో పాటు మీ తల్లి తండ్రులను నేరస్తులను చేయవద్దని కోరారు. ఫోక్సో చట్టం మరియు దాని చట్టపరమైన పరిణామాలు, ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలు, ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన మరియు దాని పరిణామాలు, శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు.సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ డి. దామోదర నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం యువత విలాసాల కోసం మాదక ద్రవ్యాలు వినియోగం తో పాటు రవాణా కూడా చేస్తున్నారని అలా చేసేవారికి కఠినమైన శిక్షలు అమలుచేస్తున్నారు. జాగ్రత్త వహిం చాలని చూచించారు..కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. మోహన్ రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రోడ్ భద్రతా నియమాలు పాటించి మీ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని, అలాగే మాదక ద్రవ్యాలు రవాణా పై కఠినమైన శిక్షలు ఉన్నాయని, అటువంటి చర్యలకు పాల్పడి మీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు .ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ శ్రీ బి. గణేష్, అధ్యాపకులు ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 700 మంది విద్యార్థిని విద్యార్థులు ఏ ఓ డానియల్ రాజు పాల్గొన్నారు.

## కొత్తకోటలో గ్రామసభ



**రావికమతం (విశాఖ సమాచారం):-** మండలం లోని మేజర్ పంచాయతీ కొత్తకోటలో ఈవో జ్యోతిశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చట్టబద్ధమైన గ్రామసభ మంగళవారం నాడు స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు అధికారులు ముఖాముఖిగా కలిశారు.సమస్యలు ప్రజలు చెప్పగా దానికి ఈవో పాలకవర్గం పరిష్కారానికి అధికారులు సూచనలతో హామీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోన లోవరాజు, ఉపసర్పంచ్ పందల దేవా మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ సమస్యల్లో ప్రధానంగా డ్రైనేజ్ సదుపాయం త్రాగునీటి కొరకు ఇంటింటికోలాలు మెరుగుపరచాలని నీటి సరఫరా అన్ని ప్రాంతాలకు చేయాలని ప్రజల కోరారు. దీనికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ అధ్యక్షుడు గుమ్మడి సత్యదేవ్, కొత్తకోట ఎంపీటీసీ పూడి దేవా, టిడిపి నాయకులు కోట గోవిందరావు, కోట సత్యనారాయణ, వార్డ్ మెంబర్ గుమ్మడి దొరబాబు, కలవు నర్సింగరావు, భీమ రాతి జగదీష్, టిడిపి గ్రామ అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు, టిడిపి నాయకుడు కంచు మూర్తి, శ్రీను, సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు, టిడిపి నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి




**విశాఖపట్నం, విశాఖ సమాచారం:** రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి తాను నిరంతరం తన వంతుగా కృషి చేస్తున్నానని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అన్నారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శ్రీనుబాబు పుట్టినరోజు వేడుకలను ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ తాను జర్నలిస్టుగా కేరీర్ ప్రారంభించి 28 ఏళ్లు పూర్తి చేసుకున్నానని, ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎంతోమంది జర్నలిస్టులు తనకు మరువలేని సహకారం అందించారన్నారు. సమాజంలో అందరూ బాగుండాలి అనే లక్ష్యంతో ముందుకు సాగే తాను అందులో జర్నలిస్టుల సంక్షేమము కోసమే ఎక్కువ గా ఆలోచిస్తానన్నారు. జనసేన నాయకుడు, 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ కొండ రాజీవ్ గాంధీ, నావెల్ డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల చిరంజీవి, కార్యదర్శి విజనగిరి భాస్కరరావు తదితరులు మాట్లాడారు.

## గోవాడ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం







**చోడవరం( విశాఖ సమాచారం):-** ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పుష్ప దేవి ఆదేశాల మేరకు చోడవరం మండలం గోవాడ అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ అనిత, పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు 15 రోజులు పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ అనిత మాట్లాడుతూ బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు ఉంటే వెయ్యి రోజులు పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం సౌరక్షణ పట్ల గర్భిణీలు బాధితులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు గర్భిణీలు పాలిచ్చే తల్లులకు పోషకాహార లోపాలు తగ్గించడానికి ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం జీవితంలో దిష్టి సారించి 15 రోజులు నిర్వహించే ఏప్రిల్ 8 నుంచి 22 వరకు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చెక్క సూపర్వైజర్లు అనిత శ్రీదేవి సంబంధిత సెక్టార్ అంగన్వాడి వర్కర్స్ గర్భిణీలు బాలింతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ కరపత్రం ఆవిష్కరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారం బ్యూరో)బీ-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన మిత్ర- ప్రజల చేతిలో ప్రభుత్వం" (వాట్సాప్ గవర్నెన్స్ ) కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ పౌర సేవలను సులభతరంగా ప్రజలకు అందించడమే వాట్సాప్ గవర్నెన్స్ లక్ష్యమని తెలియజేస్తూ వాట్సాప్ నందు 9552300009 నెంబర్ ను మనమిత్ర పేరుతో నమోదు చేసుకుని హాయ్ అనే సందేశం పంపడం ద్వారా వివిధ రకాల ప్రభుత్వ సేవలను పొందవచ్చని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని డిజిటల్ అరెస్టులు పట్ల అప్రమత్తంగా ఉండాలని.సైబర్ మోసాలకు సంబంధించి ఎటువంటి అనుమానం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 నకు కాల్ చేయవలసిందిగా తెలిపారు.మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ను స్మార్ట్ఫోన్లోని ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆపద సమయంలో పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలు పొందగలమని. శక్తి యాప్ ఆపదవేల మీ ఆత్మీయ నేస్తంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు.పై కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవోలకు మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామ వార్డు సచివాలయల అధికారి ఎస్.మంజులవాణి, నర్సీపట్నం డివిజనల్ అభివృద్ధి అధికారి ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రేబాక వెళ్దాం.. వేసవి లో సేద తీరుదాం

### -ప్రకృతి వనాల మధ్య అమ్మవారి క్షేత్రం -రోజు రోజుకూ పెరుగుతున్న భక్తుల తాకిడి



**నక్కపల్లి, (విశాఖ సమాచారం) :-** పచ్చగా వుండే పల్లెల్లోని వంట పొలాల్లో లే అవుట్లు, అపార్ట్మెంట్లు కనబడుతున్నాయి. చాలా చోట్ల తోటలను కూడా సరికి లే అవుట్లు వేసేస్తున్నారు. ఒకప్పుడు వేసవి వచ్చిందంటే మాకేం పర్వాలేదు, మా తోటలు కింద, చెట్ల కింద సేద తీరవచ్చు అనుకునే వారు కానీ ఆ పరిస్థితి ఎక్కడా కన్పించలేదు. కానీ నక్కపల్లి మండలం రేబాక గ్రామం మాత్రం వేసవిలో స్వచ్ఛమైన గాలి, అహ్లాదకర వాతావరణంతో పర్యాటకులు, భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. అందుకే వేసవి ఆరంభంలోనే రేబాక గ్రామంలోని గూడుపమ్మ ఆలయానికి భక్తులు కుటుంబాలతో వచ్చి, పచ్చని వనాల మధ్య సేద తీరుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ సందడి చేస్తున్నారు. 300 ఏళ్ల చరిత్ర వున్న గూడుపమ్మతల్లి ఆలయాన్ని ఇటీవల శక్తి కేంద్రంగా మార్పు చేశారు. అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో పాటు, అనేక దేవతామూర్తులను, 101 గ్రామదేవతలతో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు. అయితే ప్రధాన ఆలయం కట్టినప్పుడు గాని, ఉపాలయాలు నిర్మించినప్పుడు గానీ చెట్లను, వాటి కొమ్మలను కూడా తొలగించకపోవడం గొప్ప విషయం.అందుకే రేబాకలోని గూడుపమ్మ ఆలయం పచ్చని వనాల మధ్య అలరారుతోంది. విశాలమైన ఆలయ ప్రాంగణంలో దేవతామూర్తుల విగ్రహాలతో పాటు, అనేక కట్టడాలు, ఉపాలయాలు పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఎండ తీవ్రత లేకుండా ఈ క్షేత్రం వద్ద రోజూ అనేకమంది సేద తీరుతున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారు అమ్మవారిని దర్శించుకున్న తరువాత ఇక్కడే వంటలు చేసుకుని కుటుంబంతో కలిసి భోజనం చేసి, ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడుపుతున్నారు. అది వారం, మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఎక్కువ మంది ఇతర మండలాలకు చెందిన వారు ఇక్కడ కు వస్తున్నారు.

### "ప్రకృతి ఆరాధనే పరమాత్ముని ఆరాధన:

### -శ్రీ హరిరాజు, ఆలయ ధర్మకర్త

ప్రకృతి ప్రసాదించిన వృక్ష సంపదను తొలగించి ఆలయం నిర్మించడం కరెక్ట్ కాదనిపించింది. అందుకే ఒక్క చెట్టు కూడా తొలగించకుండా అమ్మవారి ఆశీస్సులతో చక్కని ఆలయం రూపుదిద్దుకుంది. ప్రకృతి ఆరాధన అంటే పరమాత్ముని ఆరాధనే. సృష్టికి మూలమైన ఆదిపరాశక్తి సన్నిధిలో ఒక పూట గడపడం కూడా ఆ తల్లి వరమేనని చెప్పాలి.

### ఇలాంటి ఆలయం ఎక్కడా లేదు:

### - వియ్యపు విజయ్, ఎలమంచిలి

రేబాక లో వున్న గూడుపమ్మతల్లి ఆలయాన్ని కొత్తగా నిర్మించారంటే చూడ్డానికి కుటుంబంతో వచ్చాం. కానీ ఈ క్షేత్రాన్ని చూశాక తెలిసింది. ఎన్నో ప్రత్యేకతలతో వున్న ఇటువంటి ఆలయం ఎక్కడా లేదని పించింది. పూర్తిగా శక్తి రూపాల క్షేత్రంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయాన్ని దర్శించుకోవడం నిజంగా చాలా సంతోషంగా వుంది. ఎంత సేపు చూసినా తనివి తీరడం లేదు అని సందర్శకులైన భక్తులు తెలుపుతున్నారు.

విశాఖ సమాచారమ్
గురువారం 17-4-2025

# అందరి చూపు.. భారత్ వైపు

ట్రంప్ మొదటి పదవీకాలంలో ఉన్నంత సన్నిహితంగా నరేంద్ర మోదీ ట్రంప్‌తో వ్యవహరిస్తారా అన్నది చూడాలి. ఎందుకంటే ట్రంప్ దాదాపు డైరెక్టుగానే భారత దేశంతో అంత సన్నిహిత స్నేహసంబంధాలు లేవని పదేపదే అంటూ, మోదీకి ఖేదం కలిగిస్తున్నారు. ట్రంప్ భారతదేశం గురించి కాస్త తక్కువచేసి మా ట్లాడడాన్ని భారతదేశంలోని ఉన్నత వర్గాలు, మీడియా, రాజకీయ వర్గాలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. దీనిపై వివరణ ఇచ్చేందుకు సిద్ధపడినవారూ ఉన్నారు. మోదీ వంటి ఆత్మాభిమానం గల, స్వీయంగా ఇమేజ్ గల నాయకుడు తనకు ఎదురైన అవమానాలపై లోలోన ఆగ్రహించి ఉండవచ్చు. అమెరికా భారతదేశం మధ్య చాలా ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నాయి. అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిలుపుకోవాలని కూడా భారతదేశం కోరుకుంటోంది. అయితే జపాన్ కు చెందిన షిగేరు ఇషిబా, ఇటలీకి చెందిన జార్జియా మెలోని మాదిరిగా ట్రంప్ ముందు సాగిలపడాలని ఏ భారతీయ నాయకుడు అనుకోరు అన్నది సుస్పష్టం.

అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ చిన్న వెనుకడుగు వేశారు. బాండ్ మార్కెట్లో జరిగిన పరిణామాలు ఆయన తన నిర్ణయం 90 రోజులపాటు వాయిదా వేసుకునేలా చేశాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సంఘటనలు ఊహించదగినవే. చైనాకు సంబంధించినంత వరకూ వ్యూహం ఎంతవరకూ స్థిరంగా ఉంటుందో చూడాలి. చైనా ప్రెసిడెంట్ జీ జిన్‌పింగ్ ఉద్దండుడు. ఎదురులేని నాయకుడు. మిగతా ప్రపంచ దేశాలకు కొంత ఊరట కల్పించిన ప్రెసిడెంట్ ట్రంప్ చైనాను ఆకట్టుకునేందుకు మారిన నిబంధనలతో మరో పటిష్టమైన వ్యూహం కనుగొనాలి. ట్రంప్ 90 రోజుల సడలింపు ఏకపక్షం. దానికి రోడ్ మ్యాప్ ఏదీలేదు. ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, ఆయన సలహాదారుల బృందం ఒక ప్రణాళిక ప్రకారం నిర్ణయాలు చేస్తున్నారని అభిప్రాయం గొప్పగా ఉంటుంది కానీ, నిజానికి అదో స్పష్టమైన అబద్ధం. సుంకాలపై ట్రంప్ ప్రకటించిన 90 రోజుల విరామం అనిశ్చితిని పెంచుతుందే కానీ, పరిస్థితిని చక్కదిద్దదు. దేశాలు ఎలాంటి దిద్దుబాటు చర్యలు తీసుకున్నా.. ప్రపంచవ్యప్తంగా ఆర్థికమాద్యం ప్రమాదం ఉండనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వాణిజ్యం, ట్రంప్ విధిస్తున్న సుంకాలపైనే చర్చ జరుగుతోంది. ప్రధానంగా ఆర్థికవేత్తలే ఈ అంశాలపై వ్యాఖ్యానిస్తున్నారు. అతి ముఖ్యమైన పరిణామం మాత్రం అమెరికాపై అంతర్జాతీయ దేశాలు నమ్మకం కోల్పోవడం. డొనాల్డ్ ట్రంప్ తన చర్యలన్నింటినీ వెనక్కి తీసుకుని, తన ప్రకటనలను, మాటలను దిగమించినా, ప్రపంచవ్యాప్తంగా కొద్ది మంది ప్రభుత్వాధినేతలు తప్ప ట్రంప్ పరిపాలనను ఇకపై ఎవరూ విశ్వసించరు. ట్రంప్ బాహాటంగా టార్గెట్ చేసి, స్పష్టంగా దూరం చేసుకున్న దేశాలలో కెనడా, మెక్సికో, డెన్మార్క్, దక్షిణాఫ్రికా ముఖ్యమైనవి. ఆ తర్వాత ట్రంప్‌ను బహిరంగంగా విమర్శించేందుకు సిద్ధమైన నాయకులు ఉన్న దేశాలలో బ్రెజిల్, కొలంబియా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్, నమీబియా, ఆస్ట్రేలియా ఉన్నాయి. అయితే, ఇప్పటివరకూ ట్రంప్ పట్ల ప్రపంచవ్యాప్తంగా పూర్తిస్థాయి లో అసమ్మతి వ్యక్తం కాలేదు. యురోపియన్ యూనియన్ దేశాలలో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మెజారిటీ దేశాలు మాత్రం అమెరికాను ఇకపై విశ్వసించవు. యురోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డేర్ లేయన్ వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను 90 రోజులపాటు వాయిదా వేయడాన్ని స్వాగతించారు. భారత ప్రధాని మోదీ ఇంతవరకూ మౌనం వహించారు. బహుశా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలపై జరుగుతున్న చర్చలు ఇంకా పురోగమదిశలో ఉండడమే కారణం కావచ్చు. దీంతో ఇతర ప్రపంచ దేశాలకు స్పందించే అవకాశం వచ్చింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల ఆందోళనలను ఎత్తిచూపుతూ, సంఘీభావం వ్యక్తం చేసేందుకు చైనా సంసిద్ధమైంది. ఈ విషయంలో భారతదేశాన్ని కలుపుకుపోవడానికి ముందడుగు వేసింది. చైనాతో పాటు బ్రెజిల్, దక్షిణాఫ్రికా నాయకులు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశాయి. ఇక భారతదేశం నుంచి స్పష్టమైన ప్రకటన కోసం ప్రపంచం ఎదురు చూస్తోంది.

## పంచాంగం

గురువారం 17-4-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. చవితి ప. 3.24 |
| నక్షత్రం | : అనూరాధ ఉ. 5.55 |
| వర్జ్యం | : ప. 12.05 ల 1.52 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# ఈ టీచర్ల కన్నీళ్లు ఎలా తుడవగలం



ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు వల్ల బెంగాల్ ప్రభుత్వానికి ఒక పెద్ద అఘాతం కలిగింది. 2016 ఉపాధ్యాయ నియామకాల ప్యానల్‌లో చాలా అవకతవకలు జరిగాయనే విమర్శ ఉంది. ఫలితంగా హైకోర్టులో చాలా రోజులు ఈ కేసు కొనసాగింది. గత సంవత్సరం హైకోర్టు పూర్తి ప్యానల్ రద్దు చేసింది. సుప్రీంకోర్టు కూడా అదే దారిలో తీర్పు ఇచ్చింది. ఈ ప్యానల్ ప్రకారం రెండు రకాల ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకరు, ఏ విధమైన లంచాలు ఇవ్వకుండా, ఏ విధమైన అవినీతికి పాల్పడకుండా ఉద్యోగం సంపాదించి ఆయా విద్యాలయాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మరో రకం, లంచాలు విపరీతంగా ఇచ్చి ఉద్యోగాలు సంపాదించి హాయిగా భారత ప్రజల టాక్స్ పేయర్స్ మనీని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కథ అర్హులు, అనర్హులు అన్న హద్దు దాటి మరింత వ్యవస్థాగతమైన అవినీతి వైపు పయనిస్తోంది.

ప్యానల్లో ముందు వరుసల్లో ఉండి ఉద్యోగాలకు పూర్తిగా అర్హులైన వారిని వెనక్కి తోసి, లంచాలు ఇచ్చిన వారిని ముందుకు జరిపి ఉద్యోగాలు ఇచ్చిన సంఘటనలు కనిపించాయి. ప్యానల్ ఎక్స్‌పైరీ తర్వాత కూడా జాబ్స్ ఇచ్చారు. ఎస్ఎస్‌సి రికమండేషన్ లెటర్ లేకుండా ఉద్యోగాలు ఇచ్చేశారు. సీబీఐ దర్యాప్తులో ఇలాంటి గందరగోళాలు ఎన్నెన్నో బయటకు వచ్చాయి. అలానే, కొంతమంది ఇప్పటికీ, తమకు ఉద్యోగాలు రాలేదనీ, ప్యానల్‌లో ఉన్నామనీ అంటు న్నారు. ఈ కేటగిరీ వారు కూడా ఎన్నో రోజులుగా ఉద్యమం చేస్తున్నారు. ఓఎంఆర్ షీట్లు కాల్చేశారు. కాబట్టి, ఈ కథ అర్హులు, అనర్హులు అన్న హద్దు దాటి మరింత వ్యవస్థాగతమైన అవినీతి వైపు పయనిస్తోంది. తీగలాగారు డొంకంతా కదిలింది అన్నట్టు చిక్కు ముడి వీడసాగింది. సుప్రీంకోర్టు మొత్తం ప్యానల్‌ని క్యాన్సిల్ చేసింది. ఈ ప్యానల్ రద్దు కారణంగా ఏ రకమైన అవినీతి లేకుండా ఉద్యోగం సంపాదించిన ఉపాధ్యాయులు కూడా సమిధలయ్యారని మరో వాదన. అయితే ప్యానల్ మొత్తం చాలా అవకతవకలతో ఉందనీ, రిపేర్ చేయడానికి వీలు లేనంత అవినీతి జరిగిందని కోర్టు అభిప్రాయపడింది అని తెలుస్తోంది.

**సుప్రీం తీర్పును ధిక్కరించలేరు!**

ప్రజలు బాధ్యతగా ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వాలు ఏ రాష్ట్రంలో ఉన్నా అవి పౌరుల మేలు కోసం పని చేయాలి. భారత రాజ్యాంగాన్ని పాటించాలి. ఉద్యోగావకాశాలు పౌరులందరికీ ఇవ్వాలి. మరలా పరీక్షలు రాసే ప్రశ్నే లేదని బాధితులైన టీచర్స్ బల్లగుద్ది చెబుతున్నారు. కానీ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మరో కొత్త నియామకం మూడు నెలల్లోనే పూర్తి చేయాలి. నియామకాలు అంటేనే మరలా పరీక్షలు. అవినీతి రంగు అంటిన వారు మాత్రం తమ జీతాలు తిరిగి చెల్లించాలి. తాము ఈ వయసులో కుటుంబ బాధ్యతలను తల మీద వేసుకుని మరలా పరీక్షలు ఎలా ప్రిపేర్ కాగలం? అని అవినీతి ఆరోపణలు లేని వర్గం ప్రశ్నిస్తోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు తృణమూల్ కాంగ్రెస్‌కు ఇదో పెద్ద తలనొప్పి వ్యవహారం అయింది. అవకతవకలు అసంఖ్యాకంగా ఉన్న ప్యానల్‌లో అర్హులు, అనర్హులను విడదీసి పట్టుకోవడం సాధ్యం కానప్పుడు ప్యానల్ క్యాన్సిల్ అవ్వక తప్పదని చట్టం చెబుతోంది. ఇది సిపిఐఎం, బీజేపీ పన్నాగం అని అధికారంలో ఉన్న పార్టీ అంటోంది. రాజకీయాలు మాకు అనవసరం. మేం అర్హులం. మా ఉద్యోగాలు ఎందుకు పోయాయి? అని టీచర్స్ అంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మరో తీర్పు ఎక్కడా ఉండదనీ, దాన్ని ఒకరికి నచ్చినా, నచ్చకపోయినా పాటించడం తప్ప మరో దారి లేదని ఈ కేసులో కీలక పాత్ర పోషించిన అడ్వకేట్ ఫిరదౌసి అంటున్నారు.

**జాబ్స్ కోల్పోయిన వారికి అగౌరవం!**

చట్టం, కోర్టులు, పరిపాలనకు సంబంధించిన విషయాలు ఇలా ఉంటే, విచ్ఛిన్నం కాబోతున్న సామాజిక, ఆర్థిక సాంస్కృతిక జీవితం నేడు వేదన భరితంగా ఉంది. జీతాలు రాకపోతే జీవితాలు ఎలా కొనసాగుతాయి? కాబోయే అల్లుడు టీచర్ అని ఆనందంగా ఒక తండ్రి తన కుమార్తెకి పెళ్ళి చేసి ఉంటారు. మరి ఆ అమ్మాయి పరిస్థితి ఏమిటి? అమ్మాయికి ఉద్యోగం ఉందని మంచి జీతం తెస్తుందని ఒక తండ్రి తన ఉద్యోగం ఉన్న కొడుకుకి పెళ్లి చేస్తాడు. ఈరోజు తమ కోడలు జీతం తేవడం లేదన్నమాట తెలిస్తే ఆ ఇంట్లో మహిళ పరిస్థితి మొదట్లానే ఉంటుందా? టీచర్ జాబ్ ఉంది అని తమ పిల్లలకు ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వేసి ఉంటారు. ఇప్పుడు ఆ జీతం రానప్పుడు ఆ పిల్లల ఫీజులు ఆ తల్లిదండ్రులు ఎలా భరిస్తారు? ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి మరలా ప్రభుత్వ విద్యా సంస్థల్లోకి ఆ పిల్లల్ని మార్చేటప్పుడు ఆ పిల్లల మానసిక పరిస్థితి అలాగే ఉంటుందా? టీచర్ జాబ్ ఉందని తమకు చిన్న ఇల్లు చాలదని బ్యాంకులో హౌసింగ్ లోన్ తీసుకొని మంచి ఫ్లాట్ తీసుకుని ఉండొచ్చు. ఆ ఈఎంఐ తీర్చకపోతే ఆ మనిషిని బ్యాంకు విడిచి పెడుతుందా? ఆ ఇంటి నుండి మరల కుటుంబం అద్దె కోసం చిన్న ఇంటిలోకి వచ్చేటప్పుడు ఆ కుటుంబం మానసిక పరిస్థితి, సమాజంలో వారి గౌరవం మొదట్లానే ఉంటుందా?

**ఈ మౌనం అతి ప్రమాదకరం!**

ప్రపంచీకరణ ఫలితంగా మధ్యతరగతికి ఒక వ్యూహాత్మక మౌనం అలవాటైపోయింది. 30 సంవత్సరాల ముందు కనిపించిన ప్రజల చైతన్యం నేడు దేశంలో తగ్గింది. ప్రశ్నించే మనిషి సర్దుకుపోయే స్థాయికి చేరుకున్నాడు. నాయకులకు కూడా ఇలాంటి పౌరులే కావాలి. ఈ భావజాలం ఏ రాష్ట్రంలో అయినా సరే ఇలాంటి విపరీతమైన సమస్యలకు దారి తీస్తుంది. ప్రజా ప్రభుత్వాలు ఎన్నికలతోనే ముగిసిపోవు. బాధ్యతాయుతమైన పౌరులు పరిపాలనా వ్యవహారాల్లో చెక్స్ అండ్ బ్యాలెన్స్ చేస్తూ ఉండాలి. ప్రశ్నించాలి. ఠాగూర్, అమర్త్యసేన్, శరత్ చంద్రల శ్వాసను పీలుస్తున్న బెంగాల్ ప్రజలు తప్పకుండా సమాధానం వెదుకుతారు. పరిస్థితుల్ని సరిదిద్దుతారు.

**– కేశవ్,**
**ఆర్థిక సామాజిక విశ్లేషకులు**

# పచ్చని లోకం కోసం పరితపించిన వనజీవి



**పచ్చదనం కోసం..** పచ్చని లోకం కోసం పరితపించి.. మొక్కలే ప్రాణవాయువుగా జీవించిన వనజీవి, పద్మశ్రీ డాక్టర్ దరపల్లి రామయ్య ఇటీవల అనంత అయువులో కలిసిపోయారు. మొక్కలు లేకుంటే మానవుడి మనుగడే ఉండదని గత ఏడు దశబ్దాలుగా పోరాడి తెలుగు నేలపై మూడు కోట్లకు పైగా మొక్కలను నాటిన ప్రకృతి ప్రేమికుడు పుడమి తల్లి వడిలోకి చేరుకున్నారు. మొక్కలు నాటడమే తన జీవితాశయంగా మార్చుకున్న 'నిలువెత్తు లాంటి పచ్చని చెట్టు' ప్రాణం విడవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన నాటిన ముక్కోటి వృక్షాలు విలపిస్తున్నాయి. మొక్కలన్నీ కన్నీటి బొట్లను కార్చుతున్నాయి. నాటినవిత్తనాలను విచారం వ్యక్తం చేస్తున్నాయి. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని తన శరీరంలో అంతర్ భాగంగా చేసుకున్న హరిత ప్రేమికుడు పద్మశ్రీ దరిపల్లి రామయ్య (86) శనివారం తెల్లవారుజామున ఖమ్మం రూరల్ మండలం, రెడ్డి గూడెంలోని తన నివాస గృహంలో గుండెపోటుతో కన్ను మూసిన విషయం తెలిసి ప్రకృతి విలవిల్లాడిరది.

నాటిన ప్రతి మొక్క, పెంచిన ప్రతిచెట్టు, కదిలే కొమ్మ, వీచే గాలి, పూచే పూలు, ఆకలి తీర్చే ఫలాలు ఆయన లేరని తెలిసి దుఃఖిస్తున్నాయి. మొక్కలే ప్రాణంగా, పర్యావరణమే ఊపిరిగా చివరి వరకు జీవించిన వనజీవి రామయ్య బాల్యదశలో తల్లిచూపిన మార్గంలో, గురువులు నేర్పిన చదువుతో ఆయన పర్యావరణంపై ప్రేమను పెంచుకున్నారు. పొద్దున లేస్తే మొక్కలతోనే సహజీవనం చేసే ఆయనకు మొక్కలే హితులు, సన్నిహితులు. ప్రకృతితో మమేకంకావడం ఆయన స్వభావం. పచ్చని పుడమి ఆయన నిరంతర స్వప్నం. ఆకుపచ్చని లోకం ఆయన ఇష్టపడే ప్రపంచం. లక్షలాది వృక్షాలకు మిత్రుడు, కోటి మొక్కలకు కల్పతరువు. అతని చేతులే చెట్లై, ఆయన అడుగులే ఆకులై, రెండు చేతులనిండా విత్తనాలను వెదజల్లారు. అతను చిప్కో ఉద్యమకారుడు సుందర్ లాల్ బహుగుణ సహచరుడు కాకపోయినా 'అభినవ అశోకుడి'గా మిగిలిపోయారు.

అతను పెద్దగా చదువుకోకపోయినా చెట్లు లేకపోతే కలిగే నష్టాలను బాల్యంలోనే తెలుసుకొని నాటి నుంచి పట్టువదలని విక్రమార్కుడిలా విత్తనాలను నాటడం, మొక్కలను పెంచడం తన జీవితాశయంగా మార్చుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలే శ్రీరామరక్షగా బలంగా నమ్మిన ఆయన వృక్ష యజ్ఞాన్ని ప్రారంభించారు. ముందు ఒంటరిగా ఈ యజ్ఞంలో పాల్గొన్నప్పటికీ ఆ తరువాత ఆయన జీవిత సహచరి, కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములయ్యారు. ఖమ్మం పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామంలో దరిపల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు 1946, జుల్కై 1వ తేదీన జన్మించిన దరపల్లి రామయ్యకు తన చిన్నతనంలో తల్లి బిరకాయ విత్తనాలను నాటుతుంటే చూసిన రామయ్య ఒక విత్తనం నాటితే దానికి అనేక బీరకాయలు కాసే అద్భుతాన్ని గమనించి బాల్యంలోనే మొక్కల పెంపకంపై మక్కువ పెంచుకున్నారు.

ముత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో 1960లో 5వ తరగతి వరకు చదువుతున్న సమయంలోనే మల్లేశం అనే టీచర్ మొక్కల పెంపకం వాటివల్ల కలిగే లాభాలపై చెప్పిన సైన్స్ పాఠమే ఆయనను వనజీవి రామయ్యగా ఎదిగేంతగా తీర్చిదిద్దింది. ఆనాడు ఉపాధ్యాయుడు చెప్పిన పాఠం తన మనసులో బలంగా నాటుకోవడంతో తన చేత దాదాపు మూడు కోట్లకుపైగా మొక్కలను నాటేటట్లు చేసింది. దీనికి తోడు కెన్యా దేశంలో వంగారిమాత్కై అనే మహిళ పదేళ్ల కాలంలో మూడు మిలియన్ల మొక్కలను నాటినట్లు అప్పట్లో పత్రికల్లో వచ్చిన వార్తలను చదవిని రామయ్య దానిని స్ఫూర్తిగా తీసుకొని తాను మరణించే నాటికి మూడు కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెటుకుని ఆనాటి నుంచి మొక్కల యజ్ఞాన్ని ప్రారంభించారు. ఇందిరా గాంధీ హయాంలో విశాఖపట్టణంలో హెలికాప్టర్ల ద్వారా విత్తనాలను చల్లిన విషయాన్ని గుర్తు చేసుకొని ఆ రోజునుంచే విత్తనాలను చల్లడం ప్రారంభించారు. రోడ్ల వెంట నీడను ఇచ్చేందుకు నిద్ర గన్నేరు విత్తనాలను చల్లడం ప్రారంభించారు.

స్వగ్రామంలో తన ఇంటినుంచి దాదాపు 8కి.మీ. వరకు రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా బాటసారులకు నీడను ఇస్తున్నాయి. తనకు వారసత్వంగా తండ్రి ద్వారావచ్చిన ఏడెకరాల స్థలాన్ని అటవీ ప్రయోగశాలగా, నర్సరీగా తీర్చిదిద్దారు. 150 రకాల మొక్కలను నాటగా అవి ఏపుగా పెరిగి చిట్టడవిలాగా తయారయ్యాయి. ఇటీవల రోడ్డు విస్తరణ పేరుతో రోడ్డు వెంట ఉన్న చెట్లను నరికిన సమయంలోనే రామయ్య ప్రాణం సగం చచ్చిపోయిందని చెప్పుకోవచ్చు. రెడ్డిపల్లి గ్రామంలో 30వేల మొక్కలతో నర్సరీని పెంచి వివిధ గ్రామాలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఉచితంగా మొక్కలను అందించారు. తెల్లవారుజామునే రోడ్లవెంట తిరుగుతూ విత్తనాలను చల్లుతూ ఖాళీ జాగా కన్పిస్తే చాలు మొక్కలను నాటుతుంటే ఆనాడు అందరూ అతనిని చూసి మొక్కల పిచ్చోడని అవమానించారు.

ఎన్ని అవమానాలు ఎదురైనా ఎంతమంది హేళనచేసినా పట్టించుకోకుండా నమ్మిన సిద్ధాంతం కోసం, కలలు కన్న ఆకుపచ్చని లోకం కోసం గడిచిన 70 ఏళ్ళనుంచి పరితపిస్తున్నారు. 80 ఏళ్ళ వృద్ధాప్యంలో కూడా హరిత స్వప్నంకోసం తపించిపోయారు. వయస్సు సహకరించుకున్నా చిన్నమోపెడ్ ద్వారా గ్రామాల్లో తిరుగుతూ మొక్కలను నాటారు. గడిచిన ఏడు దశబ్దాల కాలంలో ఆయన 200 గ్రామాల్లో రెండు వేల ప్రాంతాల్లో మొక్కలను నాటారు. వెయ్యి పాఠశాలల్లో, 600 ప్రభుత్వ కార్యాలయాల్లో, 500 దేవాలయాల్లో మొక్కలను నాటారు. అడవుల్లో కోట్లాది విత్తనాలను సేసకరించి రాష్ట్రవ్యాప్తంగా వెదజల్లారు. ఆయన నాటిన చెట్లనుంచి కాయలను ఏరి వాటి నుంచి వచ్చే గింజలను సేకరించి వాటిని బీడుభూములే, ఖాళీ స్థలాల్లో, అడవుల్లో, కొండ కోనల్లో, గుట్టల్లో విత్తనాలుగా చల్లేవారు. చూపు ఆనకపోయినా, చెవులు వినిపించక పోయినా వెనుకడుగువేయకుండా జీవించినంతవరకు 'మొక్క'వోని దీక్షతో మొక్కలనునాటారు.

నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా మారిన కొన్ని లక్షల చెట్లకు ఆయనే కల్పతరువుగా మారారు. గడిచిన 70 ఏళ్ళుగా మొక్కలను నాటుతూ ఇంటి పేరునే వనజీవిగా మార్చుకుని హరిత విప్లవం సృష్టించారు. ఆయన ఇంటినే మొక్కల ప్రయోగశాలగా మార్చారు. ఎన్నో ఔషధ గుణాలున్న మొక్కలను పెంచారు. పర్యావరణ పరిరక్షణపై ఆయన కొత్తగూడెం రేడియో కేంద్రంలో అనేకమార్లు తన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన కొన్ని వందల మొక్కలకు సంబంధించిన విశిష్టతలను, జాతీయ నామాలను ఒంటబట్టించుకున్నారు. జిల్లా కేంద్రంలో ప్రతి ఏటా జరిగే స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి శకటాల వెనుక తానే పర్యావరణ శకటంగా మారి నడిచేవారు. పర్యావరణ కమిటీ సభ్యుడిగా తన స్వంత ఖర్చులతో తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి మొక్కల పెంపకపై ప్రజలను చైతన్యపరిచేవారు. నలుగురు గుమికూడిన చోటకు వెళ్ళి వారిని చెట్ల పెంపకంపై ప్రచారం చేసేవారు. దానికి ఆయన భారీ వ్యయం అయ్యే వస్తువులను వాడుకోలేదు. కేవలం పనికిరాని వస్తువులనే తన ప్రచార అస్త్రాలుగా మార్చుకున్నారు. వాటి ద్వారానే మొక్కల పెంపకం, వాటి సంరక్షణపై ఆయన విస్తృత ప్రచారం చేశారు. వ్రతం ఆకారంలో రేకుతో తయారు చేసిన దానిపై వృక్షో రక్షతి.. రక్షితః, వృక్షం శరణం గచ్ఛామి, రామకోటి.. వృక్ష కోటి లాంటి నినాదాలు స్వయంగా రాయడమే కాకుండా చెట్ల రక్షణపై 800కు పైగా సూక్తులను తయారు చేసి వాటి ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. గ్రానైట్ రాళ్ళపై మొక్కల బొమ్మలను, సూక్తులను చెక్కి జనసమర్ధన ప్రదేశాల్లో ఏర్పాటు చేసేవారు. రోడ్లపై లభించే పనికిరాని అట్టముక్కలపై, ఇనుపరేకులపై తానే స్వయంగా రంగులతో మొక్కల పెంపకం సంబంధించిన సూక్తులను లిఖింపజేసి ప్రజలను ఆలోచింపజేసేవారు. అంతేగాక మొక్కల ఆవశ్యకతపై స్వయంగా పద్యాలు, పాటలు రచించి వాటికి చక్కని బాణీలు కూర్చి తానే పాడేవారు. సుమారు 70 ఏళ్ళుగా మొక్కలే ప్రాణంగా జీవించిన రామయ్య మొక్కలే ప్రగతికి మెట్లుగా భావించేవారు. తల్లికి బిడ్డకు ఉన్న అవినాభావ సంబంధమే మానవుడికి ప్రకృతికి ఉన్న సంబంధంగా అభివర్ణించారు. దేవుడిపై ఉన్న భక్తి, భయం మొక్కలపై కూడా ఉండాలని అభిలషించేవారు. "చెట్టు నాటడం ఒక ప్రాణాన్ని రక్షించడమే" అనే భావనను జీవిత మార్గదర్శకంగా చేసుకొని చివరి వరకు పరితపించారు.

మొక్కలను విరివిరిగా పెంచేందుకు భారత ప్రభుత్వం ముద్రించే కరెన్సీ నోట్లపై, నాణాలపై మొక్కల బొమ్మను ముద్రించాలని పదేపదే కోరేవారు. ఆయన చివరి అంకం నాటికి ఆయన జీవిత ఆశయమైన మూడు కోట్ల మొక్కలను నాటిన తృప్తి ఉన్నప్పటికీ తాను అనుకున్న తన ఇంటిని మొక్కల మ్యూజియంగా మార్చలేకపోయారు. ఆయన పదే పదే చెప్పే కరెన్సీనోట్లపై మొక్కల బొమ్మను ముద్రించి ఆయన ఆత్మశాంతి కలిగించాలని ప్రకృతి ప్రేమికులు కోరుకుంటున్నారు. నిస్వార్థమైన వారి ఆశయం ఆక్సిజన్ లా వారి ఆచరణ పచ్చని చెట్టులా భవిష్యత్తు తరాల పర్యావరణ పరిరక్షణ ఆలోచనలకు బాటలు వేయాలని కోరుకుంటూ.. వనజీవి రామయ్యకు అశ్రునివాళి.

**–వనం వెంకటేశ్వర్లు (సీనియర్ జర్నలిస్టు)**

# వేళ్ళు కోరుకునే వింత ఆచారం



పపువా న్యూ గినియాలోని డాని తెగకు సంబంధించిన ఓ ప్రత్యేకమైన ఆచారం వాడుకలో ఉండేది. అదేంటంటే, వేలు కోసుకోవడం.

వివాహ సమయంలో, పురుషుడు తన కుడి చేతి వేలును నరికి వధువుకు కట్నంగా ఇవ్వాలి. అతను ఆమెకు విడాకులు ఇవ్వాలనుకుంటే, అతను తన ఎడమ చేతిలోని రెండు వేళ్లను నరికివేయాలి. అలాగే దుఃఖానికి సంకేతంగానూ వేళ్ళు నరికేసుకునేవారు. ఇక్కడి స్త్రీ పురుషులు ఈ చిత్రాతిచిత్రమైన సంప్రదాయాలపై ఆధారపడి జీవించిన రోజులు చదివినప్పుడు విస్మయం కలిగింది.

భర్త చనిపోతే, అతని భార్య తన దుఃఖానికి, అతని పట్ల విశ్వాసానికి గుర్తుగా అతని తర్వాత మరో పురుషుడిని వివాహం చేసుకోదని సంకేతంగా ఆమె చేతిలోని వేళ్లను నరికివేస్తారు. ఇది స్త్రీ తన దివంగత భర్త పట్ల తన భక్తిని చూపించడానికి ఒక మార్గంగా పరిగణించేవారు.

వేలును నరికివేయడం ద్వారా, ఒక వ్యక్తి తమ మరణించిన వ్యక్తి పట్ల నిబద్ధతను, వారి కోసం బాధ, కష్టాలను భరించడానికి వారి సంసిద్ధతను ప్రదర్శిస్తున్నారని డాని తెగ ప్రజల నమ్మిక.

డాని ప్రజలు తమ బంధువు చనిపోయిన ప్రతిసారీ తమ వేళ్లను కోసుకోవడం ఆచారంగా ఉండేది. ఒకమారు ఓ డాని మహిళకు 4 వేళ్లు కోసేశారు, అంటే ఆమె బంధువులలో నలుగురు చనిపోయారన్న మాట.

డాని తెగ యొక్క అత్యంత ఆసక్తికరమైన లక్షణం ఏమిటంటే, సభ్యులు అంత్యక్రియలకు హాజరైనప్పుడు, వారు తమ వేళ్లలో ఒకదాని పైభాగాన్ని కత్తిరించి, బూడిద, మట్టిని వారి ముఖాలపై రుద్దుతారు.

వామెన్ ఉన్న ఈ తెగను మొట్ట మొదట ( 1938లో ) అమెరికన్ మిషనరీ రిచర్డ్ ఆర్చ్‌బోల్డ్ కనుగొన్నారు. ఇండోనేషియాలోని పురాతన నరమాంస భక్షక తెగ అయిన డాని, వారి భార్య, బిడ్డ వంటి వారి ప్రియమైనవారు మరణించినప్పుడు దుఃఖించడానికి వేలును నరికేసుకునే వారనే విషయాన్ని ఆయన తెలిపారు. ఇలావుండగా ఫోటోగ్రాఫర్ జియాన్లూకా చియోడిని, ఈ తెగకు చెందిన వారి ఫోటోలు తీసారు. వారు ఎలా ఈ ఆచారాన్ని పాటించారో ఎందుకలా చేసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. కోసే ముందు, వారు వేలు పైభాగం చుట్టూ 30 నిమిషాల పాటు గట్టి తాడును కట్టుకుంటారు. సాధారణంగా తమ వేలును కత్తిరించుకునే వ్యక్తులు దగ్గరి కుటుంబ సభ్యుల నుండి వచ్చిన వారు. రక్తస్రావం జరగకుండా నిరోధించడానికి, కొత్త వేలి కొనను సృష్టించడానికి తెరిచిన గాయాన్ని కాటరైజ్ చేస్తారు. ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన తర్వాత వేలు కోయడం బాధకు చిహ్నంగా చెబుతారు. అయితే, వేలు కోసే ఆచారం చాలా కాలం వాడుకలో ఉన్నదట. అయితే కొన్ని సంవత్సరాల తర్వాత ఈ ఆచారాన్ని అధికారికంగా నిషేధించారు.

**– యామిజాల జగదీశ్**

# గుంటూరు, పల్నాడు మీదుగా హైదరాబాద్ కు నేషనల్ హైవే

## - రూ.1,064 కోట్లతో ఏపీ లో శ్రీకారం



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన నేషనల్ హైవేల పనులు వేగవంతం అయ్యాయి.. పల్నాడు జిల్లా నుంచి గుంటూరు జిల్లా మీదుగా బాపట్ల జిల్లాకు వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు 167ఏ జాతీయ రహదారి రూ.1,064.24 కోట్లతో నిర్మాణం జరుగుతోంది.. ఈ ఏడాది ఆఖరికి హైవే పూర్తవుతుందని భావిస్తున్నారు.

నేషనల్ హైవే 167ఏ వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మాణం వేగంగా సాగుతోంది. ఈ హైవే వాడరేవు నుంచి కారంచేడు, పర్చూరు, చిలకలూరిపేట, నరసరావుపేట మీదుగా పిడుగురాళ్ల దగ్గర నకరికల్లు అడ్డరోడ్డు వరకు నిర్మాణం కొనసాగుతోంది. బాపట్ల జిల్లాలో దాదాపు 45 కిలోమీటర్ల మేర ఈ హైవే ఉండనుంది. ఈ రోడ్డు పూర్తయితే ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి హైదరాబాద్‌కు త్వరగా వెళ్లొచ్చు. అలాగే తెలంగాణ వైపు నుంచి చీరాల తీర ప్రాంతానికి పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఇదిలా ఉంటే రైతుల నష్టపరిహారం అంశంపై అధికారులు స్పందించారు. భూసేకరణ జరగగానే యజమానులకు పరిహారంపై నోటీసులు ఇచ్చామని చెబుతున్నారు. గతంలో పరిహారం ఆలస్యమైందని.. కానీ కొంతకాలంగా రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఇప్పటికే మూడు దఫాల్లో పరిహారం అందజేశామని.. కోర్టు వివాదాలు, అగ్రిమెంట్‌లను పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. త్వరలోనే తప్పకుండా అందరికీ పరిహారం అందేలా చేస్తామంటున్నారు.

## Spoken English -28

Phrases to Use When Asking for Help

(We all need help from time to time. Whether you missed a class or can't solve a certain problem, it's always okay to ask your friends and classmates for aid.)

Can you help me with the geography homework? - నీవు నాకు జాగ్రఫీ హోం వర్క్ కు సహాయం చేయగలవా?

Sure. This is how you do it.= తప్పకుండా.దీన్ని నీవు ఎలా చేస్తావు?

How did you get that answer?- ఆ జవాబును ఎలా సాధించావు?

We have to apply the Pythagoras Theorem here.- ఇక్కడ మనం పైథాగరస్ సిద్ధాంతాన్ని ఉపయోగించాలి.

I missed class yesterday. Can I look at your notes/What did we learn?- నేను నిన్న క్లాస్ కి రాలేదు. నీ నోట్స్ చూడవచ్చా/మనం ఏం నేర్చుకున్నాం.

™Sure! We learned about the second conditional in English.=™ తప్పకుండా.ఇంగ్లీషులో సెకండ్ కండీషనల్ గురించి మనం నేర్చుకున్నాము.

Excuse me, I think I'm lost. Where's the math classroom?- నేను చెప్పేది వినండి. నేను తప్పిపోయాననుకుంటున్నాను. మ్యాథ్స్ క్లాస్ రూం ఎక్కడ?

It's down the corridor on the left. Look for Room #201! - ఇది లెఫ్ట్ సైడ్ కారిడార్ క్రిందన వుంటుంది. రూం. నెం. 201 లో చూడండి.

(Phrases for Lunch time Conversations

During a break.)

Did you bring your lunch? - నీ లంచ్ బాక్స్ తెచ్చావా?

Yes. My mother packed a sandwich she made for me this morning.- అవును. మా అమ్మ శాండ్ విచ్ లను ప్యాక్ చేసింది. ఆమె నా కోసం ఈ ఉదయం చేసింది.

What did you have at lunch today?- నీవు ఈ రోజు లంచ్ లో ఏమి తెచ్చావు?

I had a chicken wrap and an apple. What did you eat?- చికెన్ ర్యాప్ మరియు యాపిల్ తెచ్చాను. నీవు ఏమి తిన్నావు?

Will you sit with me during breaktime?- బ్రేక్ టైం లో నీవు నాతో కూర్చుఃటావా?

Yes, sure!- = అవును,తప్పకుండా.

What do you think about the school's cafeteria food?- స్కూలు కేంటిన్ ఫుడ్ గురించి నీవు ఏమనుకుంటున్నావు?

™I don't like it much. The sandwiches barely have any flavor!= ?నాకు పెద్దగా ఇష్టం వుండదు. శాండ్ విచెస్ కు ఏమైనా రుచి వుంటుందా?

?I forgot my lunch. Can you share with me?= నేను నా లంచ్ ను మర్చిపోయాను. నీవు నాతో కలిసి తింటావా?

Yes, of course.= సరే, అలాగే.

© (Phrases for Making Small Talk) ©

You can't make new friends if you don't talk to the people in your class! - నీ క్లాస్లో వున్నవారితో నీవు మాట్లాడకపోతే నీవు కొత్త స్నేహితులను. సంపాధించుకోలేవు.

How do you get to school? - నీవు స్కూలుకి ఎలా వెళ్తావు?

I ride on the school bus. - నేను స్కూలు బస్ లో వెళ్తాను.

What about you?- మరి నీవు?

I find history very difficult. How do you feel about the class?- నాకు హిస్టరీ కష్టంగా అనిపిస్తోంది. నీవు ఆ క్లాస్ గురించి ఎలా ఫీల్ అవుతున్నావు?

Me too. I can't remember so many dates!- నాక్కూడా.. తారీఖులన్నీ గుర్తుండటం లేదు.

Have you read this book? - నీవు ఈ పుస్తకం చదివావా?

Yes, I borrowed it from the library and enjoyed it.- అవును, దీనిని లైబ్రరీ నుండి తెచ్చాను. తృప్తి పడ్డాను.

Did you watch the new movie? - నీవు కొత్త మూవీ చూసావా?

™Oh, the last Star Wars one? I did, but I didn't enjoy it much.=™?.. ఓ..లాస్ట్ స్టార్స్ వన్? చూసాను కానీ అంతగా బాగిలేదు.

**By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250**

**(Visakha Samacharam)**

# దిగొస్తున్న సన్న బియ్యం రేట్లు

## క్వింటాలుకు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గిన రేటు



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ.5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. సప్లై పెరగడంతో వ్యాపారులు సన్న బియ్యం ధరలు తగ్గించారు.

ఇటీవల కాలం వరకు రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినలేక పేదలు మార్కెట్ లో అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో సన్న బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఉగాది పర్వదినం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.

ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ.5 వేల నుంచి రూ.6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ.5,400, ఆర్ఎన్ఆర్ రూ.5,400, హెచ్ఎంటీ రూ.5,600, జైశ్రీరాం రూ.5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ.5,800 నుంచి రూ.6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈ నెలలో క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

# ఫ్రూట్ జ్యూస్ తరహాలో టెట్రా ప్యాకెట్లలో మద్యం

## 60, 90, 180 ఎంఎల్ ప్యాకెట్లుగా విక్రయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం - ఇప్పటికే కర్ణాటకలో అమలు

**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** తెలంగాణలో త్వరలో టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రాబోతోంది. ఇప్పటికే కర్ణాటకలో ఈ తరహాలో మద్యం విక్రయిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్ తరహాలో మద్యం ప్యాకెట్లను 60 ఎంఎల్, 90 ఎంఎల్, 180 ఎంఎల్ ప్యాకెట్లను అమ్మేందుకు రెడీ అవుతున్నారు. సీసాల్లో దొరుకుతున్న మద్యం కంటే టెట్రా ప్యాకెట్ల ధర తక్కువగా ఉండనుంది. ప్రస్తుతం క్వార్టర్ చీప్ లిక్కర్ ధర రూ. 120గా ఉండగా, టెట్రా ప్యాకెట్లలో అది రూ. 100కే లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రానుంది.

కర్ణాటకలో మెక్‌డొవెల్స్ నంబర్ వన్ కంపెనీ 90 శాతం టెట్రా ప్యాకెట్లలోనే మద్యం విక్రయాలు జరుపుతోంది. రాష్ట్రంలోనూ అదే తరహాలో విక్రయానికి ముందుకొచ్చింది. ఇందుకోసం ఆ కంపెనీ ప్రతినిధులు రెండుసార్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కలిసి టెట్రా ప్యాకెట్ల వల్ల ఖర్చు తగ్గడంతోపాటు ప్రభుత్వానికి, వినియోగదారుడు, కంపెనీకి కలిగే ప్రయోజనాలను వివరించారు. టెట్రా ప్యాకెట్లపై ప్రజల్లో స్పందన ఎలా ఉందో తెలుసుకునేందుకు తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో




ప్రయోగాత్మకంగా ఈ టెట్రా ప్యాకెట్లను విక్రయించాలన్న చర్చ కూడా తెరపైకి వచ్చినట్టు తెలిసింది. కాగా, తెలంగాణలో మొత్తం 2,620 వైన్ షాపులు, 1,117 వరకు బార్లు ఉన్నాయి. వీటికి దేశ విదేశాలకు చెందిన 55 కంపెనీల ద్వారా మద్యం సరఫరా అవుతోంది.

# ఏపీలో ఐదు ప్రాంతాల్లో రోప్‌వేలు



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే ఏపీ పర్యాటక రంగం అభివృద్ధికి ఊతమిచ్చేలా కీలక అడుగు పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు చోట్ రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది. ఏపీలో రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీలో కన్సల్టెన్సీ సర్వీసుల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

**ఈ మేరకు నేషనల్ హైవేస్**

ఏపీలోని ఐదు ప్రాంతాల్లో రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణానికి గానూ డీపీఆర్ తయారీకి టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

ఈ ఐదులో చిత్తూరు. జిల్లాలోని బోయకొండ గంగమ్మ ఆలయం, కర్నూలు అహోబిలం దేవస్థానం, పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ, విజయవాడలోని భవానీ ద్వీపం, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఉన్నాయి.

చిత్తూరు జిల్లాలోని బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద దిగువ ఆలయం నుంచి హిల్ టాప్ వరకూ 0.68 కిలోమీటర్ల మేర రోప్‌వే నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది.

అలాగే అహోబిలం దేవస్థానం వద్ద.. ఎగువ అహోబిలం నుంచి జ్వాల నరసింహస్వామి ఆలయం వరకూ 1.28 కిలోమీటర్లు..

కోటప్పకొండ వద్ద కొండ దిగువ నుంచి ఎగువకు, పాత దేవాలయం వరకూ 1.23 కిలోమీటర్ల మేరకు రోప్‌వే నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయి.

అలాగే విజయవాడలో కృష్ణా నది మీదుగా బెర్మ్ పార్క్ నుంచి భవానీ ఐలాండ్ వరకూ 0.85 కిలోమీటర్ల మేరకు రోప్‌వే నిర్మించాలని ప్రణాళికలు రచిస్తున్నారు.

కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఆలయం ముందు నుంచి శిఖరాగ్రం వరకూ 0.25 కిలోమీటర్లు రోప్‌వే ఏర్పాటు చేయాలనే ఆలోచనలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో ఈ ఐదు ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ తయారీలో కన్సల్టెన్సీ సేవల కోసం నేషనల్ హైవేస్ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

మరోవైపు ఏపీలోని 25 పర్యాటక ప్రాంతాల్లో రోప్‌వేల నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని పర్యాటకులతో పాటుగా వివిధ రాష్ట్రాల నుంచి సందర్శకులను ఆకర్షించాలనే ఉద్దేశంతో ఏపీటీడీసీ ఈ ఆలోచనలు చేస్తోంది. ముఖ్యంగా ప్రముఖ దేవాలయాల వద్ద రోప్?వేలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఏపీటీడీసీ ఉన్నట్లు తెలిసింది.

# ఈవీఎంలపై నిరంతర చర్చ - పరిష్కారమేంటి ?



ప్రజాస్వామ్యానికి నమ్మకమే పునాది. ఆ నమ్మకం తగ్గిపోతే వచ్చే ఫలితాలపై నమ్మకమూ తగ్గిపోతోంది. దురదృష్టవశాత్తూ ఇండియాలో రాజకీయపార్టీలు ఓడిపోయినప్పుడల్లా ఫలితాలను ప్రశ్నిస్తున్నాయి. ఈవీఎంల మ్యాజిక్ అంటున్నాయి. ఈ క్రమంలో ఇతర దేశాల్లో ఎవరైనా ఈవీఎంలపై మాట్లాడితే వెంటనే మన దేశంలో అలజడి ప్రారంభమవుతుంది. అమెరికా ఇంటలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ భారత ఈవీఎంలు హ్యాక్ అవుతాయంటూ వ్యాఖ్యలు చేశారని తాజాగా కొంత మంది ప్రచారం చేస్తున్నారు. ఆమె అన్నది అసలు వేరు..అయినా భారత్ లో చర్చ జరుగుతోంది.

**భారత ఈవీఎంల గురించి తులసి గబ్బార్డ్ మాట్లాడలేదు !**

ఈవీఎం పని తీరు గురించి తులసి గబ్బార్డ్ మాట్లాడింది నిజమే కానీ ఆమె ఇండియా ఈవీఎంల గురించి మాట్లాడలేదు. ఇతర దేశాలు అన్నారు.. ముఖ్యంగా ఇంటర్నెట్‌తో అనుబంధానమై ఉండే ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని ఆమె అన్నారు. భారత ఈవీఎంలు ఇంటర్నెట్ తో హ్యాక్ అయ్యే అవకాశమే ఉండదు. ఎందుకంటే వాటిని కనెక్ట్ చేయడానికి బ్లూటూత్ వంటి పరికరాలు ఏమీ ఉండవు. ఒక ఈవీఎంకు..మరో ఈవీఎంకు సంబంధం ఉండదు. కనెక్ట్ అయ్యే అవకాశం లేదు. చాలా మంది ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని ప్రచారం చేస్తున్నారు కానీ ఒక్కరూ నిరూపించలేకపోయారు.

**ఓడిపోయిన ప్రతి ఒక్కరి నింద ఈవీఎంలపైనే !**

మన దేశంలో ఈవీఎలంను వ్యతిరేకించని పార్టీ లేదు. చివరికి బీజేపీ కూడా ఈవీఎంలకు వ్యతిరేకమే.కానీ ఎప్పుడు అంటే ఓడిపోతున్నప్పుడే. ఈవీఎంలపై సుప్రీంకోర్టుకు కూడా వెళ్లింది టీడీపీ. ఈవీఎంలను మించిన సెక్యూరిటీ ఓటింగ్ లేదని వాదించిన జగన్ రెడ్డి కూడా ఇప్పుడు ఈవీఎంలను నిందిస్తున్నారు. అయితే రాజకీయ పార్టీలతో వచ్చిన సమస్య ఏమిటంటే.. తాము ఓడిపోయినప్పుడు మాత్రమే నిందిస్తున్నారు. గెలిచినప్పుడు సమర్థిస్తున్నారు. దీని వల్ల వారి వాదనకు బలం ఉండటం లేదు. కానీ అందరూ ఈ సమస్యకు పరిష్కారం వెదకాల్సిందే.. అనుమానాలకు చెక్ పెట్టాల్సిందే అనుకుంటే మాత్రం.. ఓ నిర్ణయానికి రావొచ్చు.

**మళ్లీ బ్యాలెట్లు కాకపోయినా నమ్మకం పెంచే మార్గాలుండాలి !**

భారత ఈవీఎంలు చాలా పకడ్బందీగా ఉంటాయని చెబుతారు. ఓటు వేసినప్పుడు ఎవరికి ఓటు వేశామో ప్రింట్ వస్తుంది. దాన్ని ఓటు వేసే వారు చూస్తారు. వేరే వారికి ఓటు పడితే తెలిసిపోతుంది. ఎలాంటి కంప్లైంట్లే రాలేదు. అయితే ఇక్కడ ఆ ప్రింట్లు అన్నింటినీ లెక్కించేందుకు ఈసీ అంగీకరించడం లేదు. ర్యాండమ్‌గా కొన్ని లెక్కిస్తున్నారు. అన్నింటినీ లెక్కిస్తే.. ఈవీఎంలపై అనుమానాలు కొంత వరకూ తీరే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోతే అనుమానాలు పెరిగిపోతాయి. దీని వల్ల సమస్యలొస్తాయి కానీ తగ్గవు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## ఐఐఎఫ్‌ఎంలో ప్రాజెక్టు సైంటిస్టు పోస్టులు




భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న ప్రాజెక్టు సైంటిస్ట్-2 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 25వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టు పేరు-ఖాళీలు**

ప్రాజెక్టు సైంటిస్టు-2: 07

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** 40 ఏళ్లు మించకూడదు. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.

**జీతం:** నెలకు రూ.67,000.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు చివరి తేదీ:** ఏప్రిల్ 25.

**ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.

## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఖాళీలు




భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 25వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టు పేరు-ఖాళీలు**

1. టెక్నికల్ అసిస్టెంట్: 03
2. డేటా ఎంట్రీ ఆపరేటర్: 02

మొత్తం ఖాళీల సంఖ్య: 05

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు 40 ఏళ్లు, మించకూడదు. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.

**జీతం:** నెలకు టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ.30,000,

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు చివరి తేదీ:** ఏప్రిల్ 25.

**ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.

# బీజేపీ వైపు సాయిరెడ్డి చూపు?



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):-** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిలో కొనసాగుతూనే బీజేపీ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసింది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం సాగుతోంది. రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లుగా ప్రకటించిన విజయసాయిరెడ్డికి బీజేపీ నుంచి బిగ్ ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఇప్పుడు కూటమిలో ఆసక్తికర చర్చగా మారింది.

**బీజేపీ కొత్త వ్యూహం**

ఏపీలో బీజేపీ వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తోంది. జాతీయ అధ్యక్షుడు.. ఏపీ బీజేపీ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా కొత్త నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తోంది. కూటమిలో కొనసాగుతూనే సొంతంగా తమ బలం పెంచుకోవటమే లక్ష్యంగా కార్యాచరణకు తుది రూపు ఇస్తోంది.

వైసీపీలో ముఖ్య నేతగా వ్యవహరించిన మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. తాను ఏ పార్టీలో నూ చేరటం లేదని... వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. జగన్ కోటరీ అంటూ వైసీపీ ముఖ్య నేతలను టార్గెట్ చేసారు. జగన్ హయాంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణల వేళ.. మద్యం, కాకినాడ పోర్టులో పార్టీలోని ముఖ్యుల పేర్లను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేసారు. కాగా, రాజ్యసభ సభ్యత్వానికి సాయిరెడ్డి రాజీనామా చేసారు.

**సాయిరెడ్డి నిర్ణయం మార్పు!**

వైసీపీకి రాజీనామా చేసే సమయంలోనే సాయిరెడ్డి బీజేపీ నేతలతో టచ్ లోకి వెళ్లారనే ప్రచారం సాగింది. కాగా, సాయిరెడ్డి తాన ఏ పార్టీలో చేరటం లేదని తేల్చి చెప్పారు. ఇప్పుడు ఢిల్లీ కేంద్రంగా సాయిరెడ్డి బీజేపీ లోకి ఎంట్రీ ఇవ్వటానికి రంగం సిద్దమైనట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. బీజేపీ నేతల్లోనే ఈ చర్చ మొదలైంది.

ఏపీలో సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం తిరిగి బీజేపీ నుంచి సాయిరెడ్డికే కేటాయించనున్నట్లు చెబుతున్నారు. సాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానం బీజేపీకి దక్కేలా ఇప్పటికే కూటమిలో నిర్ణయం జరిగింది. వైసీపీ ఎంపీ ఆర్ క్రిష్ణయ్య రాజీనామా చేసి తిరిగి బీజేపీ నుంచి ఎన్నికైన విధంగానే సాయిరెడ్డి విషయంలో జరగనుందని ఢిల్లీలోని బీజేపీ నేతల సమాచారం. అయితే, సాయిరెడ్డి కూటమి పార్టీల్లో చేరిక పైన టీడీపీ నుంచి అభ్యంతరం వ్యక్తం అవుతున్నట్లు చెబుతున్నారు.

**తిరిగి రాజ్యసభకు**

సాయిరెడ్డి వైసీపీ వీడిన సమయంలోనే బీజేపీలో చేరుతారనే ప్రచారం సాగింది. అయితే, కూటమి లో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఆయన రాక పైన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పార్టీ నేతల సమాచారం. వైసీపీలో నెంబర్ టూగా..తమ ను ఇబ్బంది పెట్టిన సాయిరెడ్డికి అవకాశం ఇవ్వ ద్దని సూచించినట్లు అప్పట్లోనే బీజేపీ నేతలు అంతర్గత చర్చల్లో చెప్పుకొచ్చారు. దీంతో, కొంత కాలం ఆగి నిర్ణయం తీసుకునే విధంగా సాయిరెడ్డి ముందుగా రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

కాగా, ఇప్పుడు రాజ్యసభ సీటు భర్తీకి నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్దమైంది. ఈ సమయంలో బీజేపీ తిరిగి సాయిరెడ్డికే అవకాశం ఇవ్వనుందని భావిస్తున్నారు. అయితే.. సాయిరెడ్డి బీజేపీలో చేరటం ద్వారా ఏపీలో భవిష్యత్ రాజకీయాల పైన ఆ పార్టీ నేతలు స్పష్టమైన వ్యూహంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మరి.. సాయిరెడ్డి బీజేపీ నుంచి రాజ్యసభకు వెళ్తారా.. లేక, రాజకీయాలకు దూరంగానే ఉంటారా అనేది ఇప్పుడు స్పష్టత రావాల్సి ఉంది.

# వరుస చోరీల కేసుల పరిష్కారంలో కీలక విజయాన్ని సాధించిన జిల్లా పోలీసులు

## ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి (విశాఖ సమాచారం బ్యూరో):-** అనకాపల్లి జిల్లా పోలీసులు 2025 ఏప్రిల్, 16వ తేదీన, కోటవురట్ల మండలం, రాజుపేట జంక్షన్ వద్ద వరుసగా ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసి, మొత్తం 23 కేసులలో దొంగతనమైన 63 తులాల బంగారం, 6.5 తులాల వెండి మరియు రూ.15,000 నగదు, మొత్తము సుమారు రూ.63 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో 5 గురు నిందితులను అరెస్ట్ చేసి, ఒక జువెనైల్‌ను జువెనైల్ హోమ్‌కు తరలించామని తెలిపారు.ఈ నిందితులు అనకాపల్లి జిల్లాలోని తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ, రాత్రి వేళ దొంగతనాలకు పాల్పడేవారు. వారి ఆధారంగా, నేరాల చరిత్రతో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంలో పోలీసు శాఖ విజయవంతమైంది అని ఆయన అన్నారు. ఈ కేసుకి సంబంధించిన నిందితుల వివరాలను ఆయన ఈ విధంగా వెల్లడించారు. ప్రధాన నిందితుడు పోలమరిశెట్టి దుర్గాప్రసాద్, 24 సం.,రాలు, కూలీ వర్క్ - రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం నకు చెందిన వాడని,బీశెట్టి లోకేష్,23 సం.,రాలు, వ్యవసాయం - రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం,యల్లపు భూపతి, 20 సం.,రాలు, లైటింగ్ వర్క్ - రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం,మడుతూరి సూర్య,21 సం.,రాలు, మార్కెటింగ్ - రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం,దొడ్డి ఆది బాబు ప్రధాన నిందితుడు బావ, 38 సం.,రాలు, డ్రైవర్ - జంగాల వీధి, మునగపాక మండలం,ఒక జువనైల్ రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం, వీరు అందరూ అనకాపల్లి జిల్లాకి చెందినవారు అని తెలిపారు.ప్రధాన నిందితుడు పోలమరశెట్టి దుర్గాప్రసాద్, చిన్ననాటి నుంచి తండ్రి మృతి కారణంగా జులాయిగా తిరుగుతూ, చెడు వ్యసనాలకు బానిసై, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చర్యలకు లోనై తన స్నేహితులతో కలసి ఈ చోరీలకు పాల్పడ్డాడు. దొంగలించిన బంగారాన్ని మునగపాక మండలం, జంగాల వీధికి చెందిన లమరిశెట్టి బావ దొడ్డి ఆది బాబు కు అప్పగించినట్లు విచారణలో వెల్లడైంది. సదరు దొడ్డి ఆదిబాబు పై ఇప్పటికే 9 మోటార్ సైకిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు గుర్తించబడింది అని తెలిపారు.

**చోరీలు జరిగిన స్టేషన్లు:-** కోటవురట్ల - 6, నర్సీపట్నం రూరల్ - 3, మాకవరపాలెం - 3, కశింకోట - 3, రోలుగుంట - 2, బుచ్చెయ్యపేట - 2, యలమంచిలి రూరల్ - 2, యలమంచిలి టౌన్ - 1,నాతవరం - 1, మొత్తం 23 కేసులు అని తెలిపారు.ఈ కేసును జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, దిశానిర్దేశనలో, అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన రావు పర్యవేక్షణలో, సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్



ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో, క్లూస్ టీం, ఐటీ కోర్, మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఛేదించడం జరిగింది. ఈ సందర్భంగా కేసు దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "ఇలాంటి సంఘటనలు ప్రజలలో భయం కలిగించకుండా, అప్రమత్తతతో ఉండాలని సూచిస్తున్నాము అని, అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించడం, తమ ఇంట్లో విలువైన డబ్బు, బంగారం మరియు విలువ గలవి బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలన్నారు. తమ ఇళ్లకు తాళాలు వేయడమే కాకుండా, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు స్థానిక పోలీసులతో కలిసి ఎల్.హెచ్.ఎం.ఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) సేవలు వినియోగించుకోవాలన్నారు. నేరాలపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రామకృష్ణా, కోటవురట్ల ఎస్సై ఎస్.రమేష్, సిసిఎస్ ఎస్సై పి.రమేష్ ఇతర అధికారులు, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిల్ట్ వర్క్ పనులు ప్రారంభం



**నాతవరం ( విశాఖ సమాచారం):-** నాతవరం మండలం రాజుపేట అగ్రహారం గ్రామంలో గల తాండవ రిజర్వాయర్ కు సంబందించిన నాతవరం మేజర్ కాలువ వద్ద సిల్ట్ వర్క్ పనులు కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించి తాండవ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ "కరక సత్యనారాయణ" ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తో పాటు నాతవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తాండవ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ ఎం.జోగిబాబు, అప్పన దివానం, రుత్తల నానాజీ, చింతకాయల బుజ్జి, గుడపర్తి రాంబాబు, రాజుపేట అగ్రహారం పార్టీ ప్రెసిడెంట్ అంకంరెడ్డి రమేష్, లింగంపేట నుండి దేవాడ అప్పలనాయుడు (దొర), దేవాడ బాబులు, చిటికెల తాతబాబు, చింతకాయల గంగరాజు, జె ఈ శ్యామ్ కుమార్, డి ఇ అనురాధ పాల్గొన్నారు.

# అధ్యక్షులు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ



రావికమతం (విశాఖ సమాచారం):- మండలంలో కొమ్మిర గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొర్లె నూకి నాయుడు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వం కార్డులను మంగళవారం పంపిణీ చేశారు.పార్టీలో క్రియాశీలకంగా ఆసక్తితో పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యులందరికీ ఈ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు నూకి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కరణం ఈశ్వరరావు, బూతు ఇంచార్జ్ గొంతెన మోహన్ కృష్ణ, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి పేదవాడికీ సొంత ఇల్లు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):** కూటమి ప్రభుత్వం హయాంలోలో రాష్ట్ర వ్యాప్తంగా 5,98710 మందికి గృహాలు మంజూరు చేసినట్లు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు తెలిపారు. మంగళవారం వడ్డాది లో చోడవరం నియోజకవర్గం లోని మీడియా మిత్రులుతో కలసి ఇష్టగోష్టి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మాణమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు. రూ. 3,819 కోట్లు అదనంగా ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన తెలుగుదేశం పార్టీ జాతీయ టీడీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తింపు వలనే అంచె లంచెలుగా గ్రామ వార్డు స్థాయి నుండి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ స్థాయికి ఎదిగానని అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు పేర్కొన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన నేను మొదట నుండి టీడీపీ పార్టీని నమ్ముకొని గ్రామ వార్డు నెంబర్ గా, సర్పంచ్, ఎంపీపీ, పార్టీ కష్టకాలం లో 5 ఏళ్ళు చోడవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గా, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబు గుర్తించి అవకాశం ఇచ్చారన్నారు. నా అభివృద్ధి, ఎదుగుదలకు సహకరించిన కార్యకర్తలు, నాయకులు, పాత్రికేయులు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు శిరిగిశెట్టి శ్రీరామ్మూర్తి, వడ్డాది పట్టణ అధ్యక్షులు దొండా నరేష్ పాల్గొన్నారు.

# వర్షంతో రైతన్నల హర్షం



**కే కోటపాడు (విశాఖ సమాచారం):-** నిర్ణీత సమయంలో వర్షాలు కురవడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు మంగళవారం సాయంత్రం ఏకధాటిగా సుమారు గంటపాటు కురిసిన వర్షానికి పొలాల్లో నీరు చేరి కాయగూరల పంటలు చెరకు పంటలతో పాటు సరుగుడు, యూకలిప్టస్ వంటి తోటలకు ఈ వర్షాలు ఎంతో మేలు చేశాయి. ఈ వర్షంతో మామిడి రైతులకు కూడా మేలే జరుగుతుందని రైతన్నల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసం కోసం ఇబ్బంది పడుతున్న రైతులకు పచ్చిక పెరిగి పాడి పశువులకు గడ్డి బాగా పెరుగుతుందని రైతులు సంతోషిస్తున్నారు. ఈ వర్షానికి పల్లం భూముల్లో పెసలు విత్తనాలు జల్లుకోవడానికి అనుకూలంగా ఉందని రైతులు భావిస్తున్నారు. ఎండలు ఉక్క పోతలతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

# హెల్పింగ్ హాండ్స్' ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**రావికమతం (విశాఖ సమాచారం ):-** వారధి అనాధలకు అమ్మగా నిత్యం ఎంతోమందికి కడుపు నింపుతున్న హెల్పింగ్ హాండ్స్ ఫర్ పూర్ పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో కొత్తకోట మొదలుకొని కొవ్వూరు అనాధాశ్రమం, బొడ్డేపల్లి వృద్ధాశ్రమం రోడ్డు పక్కనుండే వృద్ధులకు బిచ్చగాళ్లకు ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సాయంతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని ఈరోజు జరిగిన కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గ్రెడ్డి.నాగేశ్వరరావు,సభ్యులు గుమ్మడి జగదీష్, జవాద్ రాజా,కోట బాబి,అడ్డూరి రవి,కొర్ర గణేష్,గణేష్, చిత్రాడ రాజు,దాసరి రాము,కోలా కోటేశ్వరరావు,మరిసా మనికంట తదితర సభ్యులు పాల్గొన్నారు.

# నేచురల్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**తాళ్ళపూడి, (విశాఖ సమాచారం):** గ్రామ సర్పంచ్ గండి రాంబాబు అభ్యర్థన సూచన మేరకు మరిచర్ల శ్రీనివాస్ వారి తండ్రి కీర్తిశేషులు మరిచర్ల వెంకటేశ్వరావు గారి జ్ఞాపకార్థం సుమారుగా 5 లక్షల రూపాయలు వ్యయం తో మన చుట్టూ ప్రక్కన పరిసర ప్రాంతాలలో మరెక్కడా లేనివిధంగా ప్రజా ఆరోగ్య ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని పురాతన కాల పద్ధతిలో వాటర్ ట్యాంక్ ను నిర్మించడం జరిగింది.

ఈ వాటర్ ట్యాంక్ రెండు విభాగలుగా విభజించి పై భాగం లేయర్లో 40 ఎం.ఎం. బ్లాక్ మేటల్, గ్రావెల్ మరియు ఇసుకను సమాపాళ్ళలో ఒక్కొక్క యూనిట్ చొప్పున లేయర్ గా వేయడం జరిగింది ఆలా వేసిన వాటిలో గోదావరి నీటితో నింపడం తర్వాత ఆనీరు శుద్ధి చేయబడి పై భాగంలో ఉన్నా రంద్రాలు ద్వారా క్రింద భాగంలో ట్యాంక్ లోకి పీల్టర్ అయ్యి మంచి నీరు రావడం జరుగుతుంది.

ఈవిధంగా స్వచ్ఛమైన సహజ సిద్ధంగా ఉన్నా మంచినీటిని త్రాగడం వలనా ప్రజలు మోకాళ్ళు నొప్పులు మరే ఇతరాత్ర ఆరోగ్య సమస్యలా బారిన పడకుండా ఉండవచ్చని నిపుణులు తెలిజేశారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు విష్యమై గ్రామ పంచాయతీ లో తీర్మానం చేసి తదుపరి గోదావరి పైపు లైన్ నుండి మంచినీరు కనెక్షన్ తీసుకోవడానికి నీటిపారుదల శాఖ డిపార్ట్మెంట్ ఏఈ నూర్జహాన్ మరియు సంబంధిత అధికారులకు, మాకు సహకరించిన మా గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ వారికి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎటువంటి హంగు ఆర్భటం లేకుండా దాత మరిచర్ల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు మరియు నాయకులు సమక్షంలో గ్రామ పెద్దల అశీస్సులతో తన స్నేహితులు మధ్య నిరాడంబరంగా ప్రారంబోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజాల ఆరోగ్య ప్రయోజన దృష్ట్యా మరిచర్ల శ్రీనివాస్ చేసిన ఈ మంచి పనికి గ్రామ ప్రజలు, నాయకులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# దళిత పేటలో అపారిశుద్ధ్యం





**దేవరాపల్లి (విశాఖ సమాచారం):-,** ధళిత పేటలో కంపు కోడుతుందని,పేదలు ధళితులు ఆనారోగ్యం పాలు అవుతున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న పేర్కొన్నారు బుధవారం దేవరాపల్లి ధళిత పేటలో గుల్లిపల్లి వారి చేరువును పరీశీలించిన అనంతరం అయిన మాట్లాడారు, పెదరాయి సెంటర్ నుండి గోళ్ళ పెట ధళిత పేటలో మొత్తం ప్రుదానీరు చేరువులోకి చేరు తుందని తెలిపారు,క్రిందికి నీరు పోయె మధుం పని చేయక పోవడంతో క్రిందికి నీళ్ళు వెళ్ళడం లెదన్నారు దిని వలన నీరు నిలువ ఉండి పోవడం చని పోయిన కుక్కలు, పందులు, పిల్లులు, ఎలుకలు, చేత్త చేదరాం నిల్వ ఉండి పోయి చేరువు కంపు కోడు తుందని తెలిపారు,దగ్గలో పాఠశాల చేరువు చుట్టు నివాసం ఉంటున్న ధళితులు పేదలు ఆనారోగ్యం పాలు అవుతున్నారని తెలిపారు. దోమలు బెడద ఎక్కువ అవ్వడం తో మలేరియా డెంగ్యూ వ్యాదులు వస్తున్నాయని తెలిపారు. రెండు రోజులు క్రితం అంబేద్కర్ జయంతి సందర్భంగా గోప్పగోప్ప వ్యక్తులు చేతులు మీదుగా అంబేద్కర్ కు పూలమాలలు వేసారని ఇది మంచి పరినామమని మరి ధళితులు నివాసం ఉంటున్న ప్రాంతాన్ని ధళితులు సమస్యలు పరిష్కరించాలని తెలియక పోవడం ధళితులు పట్ల వివక్ష చూపడమేనని అగ్రహారం వ్యక్తం చేశారు వెంటనే ఆధికారులు స్పందించి శ్వాతంగా చేరువు నీళ్ల పోవడానికి మార్గం ఎర్పాటు చేయాలని లెదంటె చేరువును పూర్తిగా మూసి ధళితులు ఆనారోగ్యం పాలు అవ్వకుండ చర్యలు చేపట్టాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# నేషనల్ హెరాల్డ్ ఆస్తులను సీజ్ చేయడం దారుణం

## - డా.విజయ చంద్ర

**విశాఖపట్నం, (విశాఖ సమాచారం):** నేషనల్ హెరాల్డ్ ఆస్తులను అటాచ్ చేయడాన్ని, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీ పై ఈడీ ఛార్జ్ షీట్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని విశాఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా విజయ్ చంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**కేంద్ర దర్యాప్తు సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయింది.**

బీజేపీ భావజాలాన్ని ఎదుర్కొనే నేతలపై పార్టీలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి భయ పెట్టాలని చూస్తుంది. కేవలం ఈవీఎం ద్వారా గెలిచిన ఈ బీజేపీ పార్టీ దేశంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆధరణ జీర్ణించుకోలేక పోతుంది. అందుకే దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీలను సొంత ఏజెన్సీలుగా వాడుతుంది. ప్రతిపక్షంపై అక్రమ కేసులు బనాయిస్తుంది. కాంగ్రెస్ అగ్ర నాయకత్వాన్ని అణగదొక్కాలని చూస్తుంది. ప్రశ్నించే గొంతును నొక్కాలని కుట్రలు చేస్తుంది. మనీ'నే లేని కేసులో మనీ ల్యాండరింగ్ జరిందని ఆరోపణలు చేయడం అత్యంత దారుణం. భారత స్వాతంత్ర్య సమరయోధులను, దేశ మహోన్నత నేతలను, వారు చేసిన కృషిని బీజేపీ అవమానపరుస్తోంది. ఇది ప్రజాస్వాయాన్ని ఖూనీ చేయడమే. బీజేపీ చేస్తున్న నీచ రాజకీయాలకు, ప్రతీకార చర్యలకు ఇది నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద బీజేపీ చార్జిషీట్ వేయడం కాదు.. బీజేపీ మీదే ప్రజలే ఛార్జ్ షీట్ వేసే సమయం దగ్గరపడింది. అదానీ లాంటి వాళ్ళకు దేశాన్ని ఎలా దోచి పెడుతున్నారో అర్థం ప్రజలు చూస్తున్నారు. ప్రతీ అడుగులోనూ అవినీతికి ఎలా పాల్పడుతున్నారో ప్రజలు చూస్తున్నారు అని అయన పేర్కొన్నారు. మిస్టర్. క్లీన్ గా రాహుల్ గాంధీ రాజకీయాలలో కనబడుతున్నారని అయన పై బురద చల్లే పనిగా మాత్రమే దేశం యావత్తు ఈ ఘటనను పరిగణిస్తుందని అయన పేర్కొన్నారు.

# గ్రామాల్లో దాహపు కేకలు తీర్చండి

## వదిలేసిన డ్రైనేజీ పనులు పూర్తి చేయండి



**పారిశుధ్యం పై శ్రద్ధ చూపని కార్యదర్శులు పై మండిపాటు**

**గ్రామాల వీఆర్వోలు అందుబాటులో లేరని ఫిర్యాదు**

**మండల సర్వ సభ్య సమావేశం నిలదీసిన సర్పంచులు, ఎంపీటీసీలు**

**అనకాపల్లి (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):** మంగళవారం అనకాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులను నిలదీశారు. బట్లపూడి, సత్యనారాయణ పురం ఇలా ఒక్క గ్రామం కాదు అన్ని గ్రామాల నుంచి త్రాగునీరు సమస్యలు బోర్ల కావాలంటూ ప్రజా ప్రతినిధులు గగ్గోలుపెట్టారు. డ్రైనేజీ పనులు చేసిన గ్రామాల్లో బిల్లులు రాకపోవడంతో ఇతర గ్రామాల్లో పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు వెనకాడుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యల్లో భాగంగా ఫాగింగ్ మిషన్లు, హై స్పీడ్ టాయిలెట్ క్లీనింగ్ మిషన్లు నిరుపయోగంగా ఉన్నాయి. . సంవత్సరానికి 38 లక్షల రూపాయలు ఒక పంచాయతీ నుంచి ఖర్చు చేసిన ఎక్కడ పనులు అక్కడే నిర్లక్ష్యం కనిపిస్తున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పారిశుద్ధ్య అభివృద్ధి చర్యలు చాలా గ్రామాల్లో వెనకంచిలో ఉన్నాయని వాటిపై కార్యదర్శులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఏం చేశారని ప్రశ్నించగా 975 దరఖాస్తులు వచ్చాయని వాటన్నిటికీ తగు ఫిర్యాదారులకు సమాధానం ఇచ్చామని డిప్యూటీ తహసిల్దార్ శ్రీరామ్ మూర్తి అన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవోను అందుబాటులోకి తీసుకు వచ్చిందని దానిని క్రమబద్ధీకరణ ద్వారా ఆక్రమణదారులు వినియోగించుకోవాలని లేకుంటే ఫిర్యాదు వచ్చిన వాటిపై చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. కొన్ని గ్రామాల నుంచి వీఆర్వోలు అందుబాటులో లేరని ఫిర్యాదు చేయగా రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కొందరును వారిని ఇన్చార్జిలుగా వేయడం జరిగిందన్నారు. ప్రధానంగా ప్రస్తుత విద్యార్థులు జాయినింగ్ నిమిత్తం కుల ధృవీకరణ పత్రాలపై సంతకాలకు సంబంధిత విఆర్వోలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని పరిగణించేందుకు ఎక్కడికక్కడ కొరత లేకుండా చేయాలన్నారు. పై వర్కులన్నిటి పైన ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుంచి స్థల కేటాయింపు తక్షణమే చేపట్టాలన్నారు. 15 ఫైనాన్స్ కు సంబంధించి నిధులు పూర్తిగా పనులు జరగాలని సూచించారు. వేసవి దృష్టిలో ఉంచుకొని ఏ గ్రామంలోనూ కూడా త్రాగునీరు కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు దేనిని సంబంధం లేని విషయాలు చెప్పి గ్రామస్తులకు ఇబ్బందులు తేవద్దని హెచ్చరించారు. . జడ్పీ వైస్ చైర్మన్ భీశెట్టి వరాహ సత్యవతి, వైస్ ఎంపీపీలు విల్లూరి సూర్య కుమారి, ఐటీ ఆనంద రామ్, ఎంపీడీవో కేవి నరసింహారావు, ఈఓపిఆర్డి కె. వి వి ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టారిఫ్ నష్టాలన్నీ తీరాయ్

- అంతర్జాతీయ ర్యాలీతో దేశీయ మార్కెట్ల దూకుడు

- 2 రోజుల్లో రూ.18.42 లక్షల కోట్లు పెరిగిన సంపద



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల ఉత్పత్తులపై విధించిన ప్రతీకార సుంకాల విషయంలో 90 రోజుల విరామానికి తోడు, వాహన రంగానికీ మినహాయింపు ఇస్తామనే సంకేతాలు ఇవ్వడంతో మంగళవారం ప్రపంచ మార్కెట్లు పరుగులు తీశాయి. దేశీయ సూచీలూ, అదే స్థాయిలో దూసుకెళ్లాయి. దీంతో ఏప్రిల్ 2న ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకటన అనంతరం వచ్చిన నష్టాలను, దేశీయ సూచీలు దాదాపుగా పూడ్చుకున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 30 పైసలు బలపడి 85.80 వద్ద ముగిసింది.

బీఎస్ఈలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ గత రెండు ట్రేడింగ్ రోజుల్లో రూ.18.42 లక్షల కోట్లు పెరిగి రూ.412.24 లక్షల కోట్లు (4.81 లక్షల కోట్ల డాలర్లు)గా నమోదైంది. గత శుక్రవారం రూ.7.85 లక్షల కోట్లు, మంగళవారం రూ.10.57 లక్షల కోట్ల మేర మదుపర్ల సంపద పెరిగింది. గత రెండు ట్రేడింగ్ రోజుల్లో సెన్సెక్స్ 2,887.74 పాయింట్లు దూసుకెళ్లింది.

సెన్సెక్స్ ఉదయం 1695 పాయింట్ల (క్రితం ముగింపు 75,157.26) లాభంతో 76,852.06 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. కొనుగోళ్ల మద్దతుతో రోజంతా అదే దూకుడు కొనసాగించిన సూచీ, ఇంట్రాడేలో 1,750.37 పాయింట్ల లాభంతో 76,907.63 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 1,577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద ముగిసింది. నిఫ్టీ 500 పాయింట్లు రాణించి 23,328.55 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 23,207– 23,368 పాయింట్ల మధ్య కదలాడింది.

30లో 28 షేర్లకు లాభాలు: సెన్సెక్స్ సూచీలో 28 షేర్లు దూసుకెళ్లాయి. ఇండస్ఇండ్ బ్యాంక్ 6.84%, టాటా మోటార్స్ 4.50%, ఎల్

**సెన్సెక్స్ ▲1578 76735 | నిఫ్టీ ▲500 23329**

అండ్ టీ 4.50%, యాక్సిస్ బ్యాంక్ 4.18%, అదానీ పోర్ట్స్ 4.02%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 3.23%, ఐసీఐసీఐ బ్యాంక్ 2.86%, హెచ్‌సీఎల్ టెక్ 2.61%, ఎం అండ్ ఎం 2.42%, బజాజ్ ఫైనాన్స్ 2.41% లాభపడ్డాయి. ఐటీసీ, హెచ్‌యూఎల్ స్వల్పంగా నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో.. స్థిరాస్తి 5.81%, పరిశ్రమలు 3.76%, యంత్ర పరికరాలు 3.67%, వాహన 3.39%, వినియోగ 3.12%, ఆర్థిక సేవలు 2.94%, లోహ 2.75% పెరిగాయి. బీఎస్ఈలో 3266 షేర్లు లాభపడగా, 833 స్క్రిప్‌లు నష్టపోయాయి. 158 షేర్లలో ఎటువంటి మార్పులేదు.

### మార్కెట్ల పరుగుకు దోహదపడిన అంశాలివే

అమెరికాలోకి దిగుమతి అయ్యే ఎలక్ట్రానిక్స్, స్మార్ట్‌ఫోన్‌లకు సుంకాల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో మార్కెట్ సెంటిమెంట్ బలపడింది. వాహనాలపై సుంకాలనూ సవరిస్తామని సంకేతాలిచ్చారు. రాబోయే రోజుల్లో చైనా మినహా మిగతా దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకో వచ్చన్న అంచనాలతో మార్కెట్లు పరుగులు తీశాయి. అమెరికా సుంకాల నుంచి మినహాయింపు లభించొచ్చన్న అంచనాలతో దేశీయ వాహన కంపెనీలైన సంవర్ధన మదర్‌సన్ 8.17%, భారత్ ఫోర్జ్ 6.86%,

- **ఎఫ్ఐఐల కొనుగోళ్లు రూ.6066 కోట్లు**
- **డీఐఐల అమ్మకాలు రూ.1952 కోట్లు**

ఎంఆర్ఎఫ్ 4.50%, హీరో 4.02%, ఐషర్ 3.45%, టీవీఎస్ 3.06%, అశోక్‌లేలాండ్ 3.04%, బజాజ్ ఆటో 2.79%,మహీంద్రా 2.42%, మారుతీ 2.15% పెరిగాయి. ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు ప్రయోజనాన్ని బ్యాంకులు రుణగ్రహీతలకు బదిలీ చేస్తుండటంతో, సెంటిమెంటు సానుకూలంగా మారింది. బ్యాంకు రుణాలు మళ్లీ పుంజుకోవచ్చన్న అంచనాలు పెరిగాయి.

# ఏమిటి, ఎంత, ఎప్పుడు తింటున్నారు?



టీ, కాఫీ, వేపుడు పదార్థాలు, మసాలా పదార్థాలు, స్వీట్లు, చాలా చల్లని లేదా చాలా వేడిపదార్థాలు తిన్నపుడు ఇవి మెదడును డిప్రెషన్ ప్రభావానికి గురిచేసి మెదడు సమతౌల్యాన్ని దెబ్బతీస్తాయి. ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం, సమయం సందర్భం లేకుండా ఆహారాన్ని తీసుకోవడం కూడా మానసిక, శారీరక ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావాన్ని చూపిస్తాయట. మంచి ఆరోగ్యం మీ సొంతం కావాలంటే ఎక్కువ మోతాదులో ఒకేసారి ఆహారాన్ని తీసుకోకుండా, ఎక్కువసార్లు తక్కువ మోతాదుల్లో, కచ్చితమైన వేళలు పాటిస్తూ ఆహారాన్ని తీసుకోవాలి. పొట్టనిండుగా ఆహారం తీసుకోకుండా కాస్త ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. అపుడపుడూ ఉపవాసాలు ఉండడం మీ మెదడు చురుకుగా పనిచేయడానికి, శరీరం లోపలి వ్యవస్థలు సక్రమంగా పనిచేయడానికి తోడ్పడుతుంది. వీటితో పాటు ఎక్కువ మోతాదులో నీళ్లు తాగండి. తాజా కూరగాయలు, పళ్లు తీసుకోవడం మీ లోపలి వ్యవస్థలను సక్రమంగా పనిచేసేలా చేస్తాయి. తినేటపుడు కూడా మనసు ప్రశాంతంగా ఉండాలి. తక్కువ తినడం వల్ల ఆరోగ్యంతోపాటు చురుగ్గా ఉంటారు. రోజంతా ఉల్లాసంగా గడుపుతారు. కాబట్టి అతిగి తింటూ, కృంగుబాటుకు గురికాకుండా తగిన మోతాదులో తింటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం.

– యామిజాల జగదీశ్

# రాజాం.. తాగునీటికి మారాం

**రాజాం పట్టణ అవసరాలకు.. వచ్చే 30 ఏళ్లు సరిపోయేలా రక్షిత తాగునీటి పథకాన్ని నిర్మించినా ప్రతి ఇంటికీ జలం దూరంగానే ఉంది. పట్టణ శివారు ప్రాంతం శరవేగంగా విస్తరిస్తోంది.**

రాజాం : రాజాం పట్టణ అవసరాలకు.. వచ్చే 30 ఏళ్లు సరిపోయేలా రక్షిత తాగునీటి పథకాన్ని నిర్మించినా ప్రతి ఇంటికీ జలం దూరంగానే ఉంది. పట్టణ శివారు ప్రాంతం శరవేగంగా విస్తరిస్తోంది. ఆ ప్రాంతాలన్నింటికీ నీటి సరఫరాకు పైపులైన్లు ఏర్పాటు చేయాలి. నాలుగైదు ఇళ్లు ఉన్న వీధులు, తక్కువ ఆవాసాలున్న కాలనీలకు పైపులైను వేయడంలో ఆర్థిక భారం నెపంతో అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. దీనికి తోడు ప్రధాన, పంపిణీ పైపులైను ఎప్పటికప్పుడు లీకవుతోంది. ఇటీవల ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టినప్పుడు పైపులైను భారీగా దెబ్బతింది. రూ.40 లక్షల వరకు వెచ్చించి కొత్తగా ఏర్పాటు చేయాల్సి వచ్చింది. బుచ్చెంపేట, జీఎంఆర్ వరలక్ష్మి డీఏవీ ప్రాంతాలు, సాయిచరణ్య నగర్, పొనుగుటివలస, వరలక్ష్మినగర్, విద్యానగర్, కొత్తవలస, గోపాలపురం, సారథి, డోలపేట, వస్త్రపురికాలనీ, ఆదర్శనగర్, టీచర్స్

**కొత్తవలసలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా**




కాలనీ, కొండంపేటల్లోని పలు వీధుల్లో కుళాయిలు కానరావడం లేదు.

**ఏళ్లు గడుస్తున్నా పంపిణీ పైపులైనుకు నోచుకోని సాయిచరణ్యనగర్ కాలనీ**

**తగిన చర్యలు..**

సమస్యను పురపాలక ఏఈ వెంకటరామరాజు వద్ద ప్రస్తావించగా.. సముదాయాలు ఉన్న చోట ఇంటింటి కుళాయి కావాలని కోరితే అమృత్ 2.0లో నిధులతో ప్రతిపాదించామన్నారు. 4 కి.మీ. మేర డిస్ట్రిబ్యూషన్ లైన్ వేసేందుకు సాంకేతిక అనుమతులు తీసుకుంటున్నామని, ఎక్కడ అవసరమైనా ఏర్పాటు చేసి కుళాయి అందిస్తామన్నారు. పైపులైన్లు లీకైనా, తాగునీటి ఇబ్బంది ఉన్నా తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# విజయనగర వాసులకు తాగునీటి కష్టాలు



**విజయనగరం, (విశాఖ సమాచారం):** మూడు లక్షల మంది జనాభాకు ఆవాసం.. 30కి పైగా ప్రభుత్వ విభాగాలకు నిలయం.. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధుల రాకపోకలు.. ఇక్కడి ప్రజలకు ఒకటే కష్టం.. గుక్కెడు నీటికి రోజూ తిప్పలే.. ఎప్పుడు బిందె నిండుతుందని చూడటమే.. జిల్లా కేంద్రం విజయనగరంలో తాగునీటి కష్టాలు ఎక్కువవుతున్నాయి. ప్రస్తుతం ప్రజలకు వందేళ్ల నాటి నెల్లిమర్ల పంపుహౌస్, 1999 నాటి ముషిడిపల్లి పథకాల నుంచి నీరందుతోంది. ఇవి తరచూ మరమ్మ తులకు గురవుతున్నాయి. దీంతో రోజులో ఇవ్వాల్సిన నీటిలో సగం కూడా సరఫరా చేయడం లేదు. ప్రత్యామ్నాయంగా 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన విజయనగరం వాటర్ స్కీం మధ్యలో నిలిచిపోయింది. ప్రస్తుతం వేసవొస్తే ఏటా ఆంధ్ర జలాశయం నుంచి రప్పిస్తున్నారు.

**ప్రభావిత ప్రాంతాలు..**

బీసీకాలనీ, వైఎస్సార్ నగర్, కామాక్షినగర్, నల్లమారమ్మ కాలనీ, కేఎల్‌పురం, రామకృష్ణానగర్, లంకాపట్నం, హుద్‌హుద్ ఇళ్లు, సిరాగార్డెన్, టిడ్కో సముదాయం, ఎల్‌బీజీ నగర్, ప్రశాంతి నగర్ తదితర ప్రాంతాలకు నేటికీ ట్యాంకర్లే దిక్కవుతున్నాయి. గతంలో వేసిన రూ.200 కుళాయిల్లో 30 శాతం మేర నీరివ్వడం లేదనే ఆరోపణ లున్నాయి. ఇంటర్ కనెక్షన్ పనులు ఏళ్లుగా సాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రూ.3 కోట్లతో పనులు చేశామని అప్పటి అధికారులు చెప్పినా ఎక్కడా కానరావడం లేదు. ఈ క్రమంలో కొత్త కుళాయిల మంజూరుకు ఇబ్బందులు ఎదుర వుతున్నాయి.

**లీకుల బెడద**

ముషిడిపల్లి పథకం కింద 30 డివిజన్లు ఆధారపడి ఉన్నాయి. ప్రధాన పైపులైన్ ఏళ్ల నాటిది కావడంతో తరచూ దెబ్బతింటోంది. ఈక్రమంలో రెండు, మూడు రోజులకోసారి సరఫరా ఆగిపోతోంది. దీని సామర్థ్యం 20 ఎంఎల్‌డీలు కాగా ప్రస్తుతం 10 ఎంఎల్‌డీ లభ్యమవుతోంది. మెరుగు పరిచేందుకు 2022లో అమృత్ 2.0 కింద రూ.63 కోట్ల నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు. ఇప్పుడు అంచనాలు పెంచి రూ.66.36 విడుదల చేశారు. ఈ సొమ్ముతో 23 కి.మీ మేర అధునాతన లైన్ వేయాలని భావిస్తున్నారు. పంపిణీ లైన్లతో పాటు 10 వేల కొత్త కుళాయి కనెక్షన్లు, వేయి కిలో లీటర్ల ట్యాంకు రానున్నాయని చెబుతున్నారు. తాటిపూడికి అనుసంధానం చేసి 20 ఎంఎల్‌డీల నీరు వచ్చేలా ప్రణాళిక వేశారు.

**ప్రస్తుత పరిస్థితి ఇదీ..**

| | |
|---|---|
| జనాభా | : 3.2 లక్షలు |
| రోజూ అవసరం | : 40 ఎంఎల్‌డీ |
| ప్రస్తుతం ఇస్తోంది | : 26 ఎంఎల్‌డీ (రోజు విడిచి రోజు) |
| కుళాయిలు | : 29,334 |
| చేతిపంపులు | : 1340 |

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**మధురవాడ, విశాఖ సమాచారం:** విశాఖలో ఇంటర్ విద్యార్థి మనస్థాపంతో బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు కూర్మన్నపాలెం ప్రాంతానికి చెందిన వేదాంత కార్తికేయ (16)మారికవలస ఓజోన్ వ్యాలీలోని శ్రీచైతన్య కాలేజీ లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరాడు బుధవారం ఉదయం హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఉండడాన్ని గమనించిన కాలేజీ యాజమాన్యం ఆసు పత్రికి తరలించగా మృతి చెందినట్లు నిర్ధారించారు వీరి స్వగ్రామం విజయనగరం జిల్లా గరివిడి అని కాలేజీ సిబ్బంది తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చందనోత్సవం నాటికి పనులు పూర్తయ్యేనా!?



**'సింహాచలం'పై కొనసాగుతున్న అభివృద్ధి పనులు**



**విశాఖపట్నం/సింహాచలం, విశాఖ సమాచారం:** చందనోత్సవం నిర్వహణకు సింహాచలం దేవస్థానం ముస్తాబవుతోంది. పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా. వీఐపీ, వీవీఐపీల తాకిడి అధికంగానే ఉండనుంది. ప్రత్యేక దర్శన టికెట్లకు డిమాండు ఉండొచ్చంటున్నారు. ఈ నేపథ్యంలో కొండమీద చేపడుతున్న 'ప్రసాద్' పథకం పనులు కొంత ఆటంకంగానే కని పిస్తున్నాయి. కనీసం చివరి దశలో ఉన్న పనులైనా పూర్తి చేస్తే మేలని పలువురు పేర్కొంటున్నారు. కేంద్ర పర్యాటక శాఖ నిధులు రూ.54 కోట్లతో సింహాచలం కొండ మీద, దిగువన ప్రసాద్ పథకం పనులు యుద్ధప్రాతిపదికన చేపడు తున్నారు. అయితే కొన్నిచోట్ల పనులు నత్తనడకన సాగడంతో భక్తులకు ఇబ్బందులు తప్పేలా లేవు.

గతంలో ప్రొటోకాల్ వాహనాలు, విధులకు హాజరయ్యే అధికారుల వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ కోసం వినియోగించే స్థలంలో ప్రస్తుతం వాణిజ్య దుకాణాలను తాత్కాలికంగా నిర్వ హిస్తున్నారు. బస్టాండ్ వద్ద నిలిపేందుకు కూడా పూర్తిగా ఖాళీ స్థలం లేదు. కొత్తగా నిర్మిస్తున్న వాణిజ్య దుకాణ సముదాయం చివరి దశలో ఉన్నా.. ఈ నెలాఖరులోగా దాన్ని అందుబాటులోకి తీసుకురావడం అనుమానంగానే ఉంది. దీంతో పార్కింగ్ సమస్య వెంటాడుతోంది.

**నృసింహ మండపం లోపల పనులు**

ఉచిత దర్శనాలకు గతంలో నృసింహ మండపం లోపల నుంచి క్యూలైన్లను వదిలేవారు. ప్రస్తుతం ఆ మండపాన్ని కొన్నిచోట్ల కూలగొట్టి పనులు చేపడుతుండటంతో దీని లోపల నుంచి క్యూలైన్లను పంపించడం ఈసారి కుదరదు. ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం నిర్మించిన క్యూకాంప్లెక్సు భవనాన్ని వినియోగించుకోవాలని చూస్తున్నారు. అయితే దీనికి తుది మెరుగులు దిద్దాల్సి ఉంది.

**నకిలీ పాసులతో బురిడీ..**

గతంలో కొందరు భక్తులు నకిలీ పాసులతో వచ్చినట్లు గుర్తించి గతేడాది క్యూఆర్ కోడ్‌తో పాసులను ఇచ్చారు. అలాగే కొందరు భక్తుల వద్ద టికెట్లు చించకపోవడంతో వాటినే మళ్లీమళ్లీ కొందరు వినియోగించారు. ఇటువంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పలాసకు ఉద్దానం జలాలు..!



పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో తాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ చేపట్టారు. రూ.63 లక్షలతో జల్‌జీవన్ మిషన్ (ఉద్దానం ప్రాజెక్టు) ద్వారా 15 లక్షల లీటర్ల నీరు వినియోగించుకోవడానికి రంగం సిద్ధమైంది. జంట పట్టణాల వాసులు ఏటా వేసవిలో ఇబ్బందులు పడటం.

**కాశీబుగ్గలో పైపులైన్ల ఏర్పాటుకు పొక్లెయిన్‌తో తవ్వకాలు**

పలాస, కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో తాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ చేపట్టారు. రూ.63 లక్షలతో జల్‌జీవన్ మిషన్ (ఉద్దానం ప్రాజెక్టు) ద్వారా 15 లక్షల లీటర్ల నీరు వినియోగించు కోవడానికి రంగం సిద్ధమైంది. జంట పట్టణాల వాసులు ఏటా వేసవిలో ఇబ్బందులు పడటం, శాశ్వత ప్రాజెక్టులు లేకపోవడంతో కూటమి ప్రభుత్వం సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించింది. గత నెల 15న జిల్లా ప్రత్యేకాధికారి శశిభూషణరావు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు సమీక్షించి ఉద్దానం ప్రాజెక్టు ద్వారా తాత్కాలికంగా తాగునీరు అందించాలని అనుమతించడంతో యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించారు.

**15 లక్షల లీటర్ల నీరు సరఫరా**

పలాస మండలం రామకృష్ణాపురం సమీపంలో పైపు నుంచి టిడ్కో ఇళ్ల సముదాయం పక్కనే ఉన్న ఓవర్ హెడ్ బ్యాలెన్స్‌డ్ రిజర్వాయర్ ట్యాంకుకు (250 కేఎల్ సామర్థ్యం) అనుసంధానం చేస్తారు. అక్కడి నుంచి అక్కుపల్లి కూడలి వద్ద గత పైపులకు అనుసంధానం చేసి కాశీబుగ్గ మండల పరిషత్తు కార్యాలయం సమీపంలోని గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యాలయం వద్ద 250 కిలో లీటర్ల సామర్థ్యం గల రెండు ట్యాంకులకు నీరు ఎక్కిస్తారు. అక్కడి నుంచి పలాసలో చేపల మార్కెట్ వద్ద రెండు ట్యాంకులు (250 కిలో లీటర్ల సామర్థ్యం), పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని 500 కిలో లీటర్ల ట్యాంకుకు నీరు పంపింగ్ చేస్తారు. వీటి ద్వారా జంట పట్టణాల్లోని 150 పబ్లిక్, 1,600 ఇంటింటి కుళాయిలకు నిత్యం సరఫరా చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే దారిలో 900 మీటర్ల పొడవునా కొత్తగా వేయనున్న పైపులైన్లను కలర్స్, మండల పరిషత్తు కార్యాలయం సమీపంలో ఎల్ఐసీ భవనాల వద్ద అనుసంధానం చేయనున్నారు.

**మాట ఇస్తే చేసి చూపిస్తాం**

ఎన్నికల్లో పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు శాశ్వతంగా తాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఉద్దానం ప్రాజెక్టు ద్వారా నీరు అందించడానికి చర్యలు తీసుకున్నాం.

గౌతు శిరీష, ఎమ్మెల్యే, పలాస

**యుద్ధప్రాతిపదికన పనులు**

వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నాం. ఉద్దానం ప్రాజెక్టు నుంచి సరఫరా చేయడంపై ప్రయోగాత్మక పరిశీలన చేసి లోపాలను గుర్తించాం. పైపులైన్ల పనులు పూర్తిచేస్తే వారం, పది రోజుల్లో నీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.

# ఏపీ వర్గీకరణ ఆర్డినెన్సుకు హర్షం

## ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ

**హైదరాబాద్, (విశాఖ సమాచారం):** ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి బుధవారం నాడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఆర్డినెన్స్ జారీ చెయ్యడానికి నిర్ణయించడం పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృపాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నేళ్లుగానో ఎదురు చూస్తున్న రోజు ఇది అనీ, రెల్లి,మాదిగ అనుబంధ కులాలవిద్యార్థినీ, విద్యార్థులు, నిరుద్యోగులు ఈ వర్గీకరణ ఆర్డినెన్సు ద్వారా వచ్చే విద్య, ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకోవాలనీ కృపాకర్ మాదిగ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ పై నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ సిఫారసు చేసిన రోస్టర్ పాయింట్ల విధానం, అత్యంత వెనుకబడిన ఎస్సీ కులాల వారికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలనే సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ప్రిఫరెన్షియల్ ట్రీట్ మెంట్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని,వెంటనే దీనిని సవరించి మొదటి గ్రూప్ అయిన రెల్లి అనుబంధ కులాల వారికి ఒక్క (1) శాతం,రెండవ గ్రూప్ మాదిగ అనుబంధ కులాల వారికి ఏడు (7) శాతం, మూడవ గ్రూప్ అయిన మాల అనుబంధ కులాల వారికి (7) శాతం వచ్చేటట్టుగా వెంటనే సవరించాలని రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఒకవేళ దీనిని సవరించని పక్షంలో జరిగే అన్యాయాన్ని సరిదిద్దించుకోవడానికి మాదిగలు న్యాయం కోసం హైకోర్టు మెట్లు ఎక్కవలసి వస్తుందని కృపాకర్ మాదిగ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్డినెన్సు సాధన వెనక ఎంతో మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రాణ త్యాగాలు ఉన్నాయి. వేలాది మంది కార్యకర్తల, నాయకుల వృత్తి,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దూరమై చేసిన దశాబ్దాల తరబడి చేసిన కృషీ, త్యాగాలు ఉన్నాయి.ఈ విజయం వీరందరిదీ.మరీ ముఖ్యంగా మాదిగ ప్రజలది,ఎస్సీల్లోని సంచార, అర్ధ సంచార కులాల వారందరిదీ అని చెప్పారు.




# చాహల్‌కు అదే విషయం చెప్పా: శ్రేయస్ అయ్యర్

**ఇంటర్నెట్ డెస్క్:** పంజాబ్ కింగ్స్ , కోల్‌కతా నైట్‌రైడర్స్ )కు మధ్య మంగళవారం జరిగిన లోస్కోరింగ్ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ తన పదునైన వ్యూహాలతో సత్తా చాటాడు. తమ టీమ్ చేసిన 111 పరుగులను కాపాడుకుంటూ... 16 రన్స్ తేడాతో కోల్‌కతాపై విజయం సాధించారు. ఛేదనలో కోల్‌కతా టీమ్ 95 పరుగులకే చతికిలపడింది. మొదట బ్యాటింగ్ చేసిన శ్రేయస్ అయ్యర్ సేన 15.3 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది. కోల్‌కతా బౌలర్లు హర్షిత్ రాణా 3, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ తలో రెండు వికెట్లు తీశారు. కోల్‌కతా విజయం ఇక లాంఛనమే అనుకున్నారు అంతా! ఆ ఆనందంలో బ్యాటింగ్ ప్రారంభించిన కోల్‌కతాకు చాహల్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. కేవలం 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు కూల్చాడు. ఇది అతనికి ఐపీఎల్ కెరీర్‌లోనే బెస్ట్ గణాంకాలు. ఐపీఎల్‌లో అతి తక్కువ పరుగులు చేసి... విజయం సాధించిన టీమ్‌గా కూడా పంజాబ్ రికార్డు సాధించింది.



**అయ్యర్ చెప్పాడు.. చాహల్ చేశాడు...!**

కోల్‌కతా బ్యాటింగ్‌కు వచ్చిన సమయంలో శ్రేయస్ అయ్యర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించాడు. పిచ్ ప్రవర్తిస్తున్న తీరును పసిగట్టాడు. ఆ మేరకు చాహల్‌కు దిశానిర్దేశం చేశాడు. 'నేను ఆ సమయంలో బాల్ కాస్త టర్న్ అవడాన్ని గమనించా. అప్పుడు నేను చాహల్‌ను శ్వాస మీద నియంత్రణ సాధించు, కాస్త కూల్‌గా ఉండు అని చెప్పా. కచ్చితత్వంతో బంతు లేసి, మనం బ్యాటర్లను అటాక్ చేయాలని సూచించా' అని శ్రేయస్ అయ్యర్ మ్యాచ్ అనంతరం అన్నాడు.

**'మేం చెప్పుకోదగ్గ స్కోరే చేశాం...'**

పిచ్ పరిస్థితులను బట్టి చూస్తే తాము చేసింది సరైన స్కోరే అని శ్రేయస్ అభిప్రాయపడ్డాడు. 'నేను ఎప్పుడైతే బ్యాటింగ్‌కు వెళ్లానో.. అప్పుడు పిచ్‌పై పడిన బంతి విభిన్నంగా స్పందించింది. ఒక బాల్ ఏమో ఎక్కువ బౌన్స్ అవకుండా తక్కువ ఎత్తులో వచ్చింది. మరో బంతేమో నా బ్యాట్ కింద అంచును తాకింది. మిగతా బ్యాటర్లు కూడా స్వీప్‌షాట్ ఆడటానికి ఇబ్బందిపడ్డారు. నిజాయతీగా చెప్పాలంటే... మేం మొదట బ్యాటింగ్ చేసి.. చెప్పుకోదగ్గ స్కోరే చేశాం. అందుకే 16 పరుగులతో విజయం సాధించాం. పిచ్‌పై బౌన్స్ ఒక్కోసారి ఒక్కోలా వస్తోంది. ఇదే విషయాన్ని నేను మా బౌలర్లకు వివరించా. వారు చేసి చూపించారు. రెండు ఓవర్లలో రెండు వికెట్లు సాధించగానే విజయంపై మాలో ఆశలు రేకెత్తాయి. చాహల్ ఎప్పుడైతే వచ్చి బంతిని తిప్పాడో మాకు మరింత విశ్వాసం కలిగింది. నేను అటాకింగ్ ఫీల్డ్ సెట్ చేశా. బ్యాటర్లకు చాలా దగ్గరగా ఫీల్డర్లను మోహరించా. దీంతో వారు ఒత్తిడిలో తప్పులు చేసి, మా వలలో చిక్కారు. ఈ విజయంతో మేం అతివిశ్వాసానికి పోం. ఇది మాలో మరింత బాధ్యతను పెంచింది. ఇదే స్ఫూర్తితో తర్వాతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తాం' అని శ్రేయస్ అయ్యర్ అన్నాడు. ఆరు మ్యాచులు ఆడిన పంజాబ్ కింగ్స్ ఎనిమిది పాయింట్లతో నాలుగో స్థానానికి వెళ్లింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆరు పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది.

# ఆగస్టులో బంగ్లా టూరుకు టీమిండియా..

**షెడ్యూల్ రిలీజ్**



**ఢాకా :** భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య వైట్‌బాల్ సిరీస్ ఖరారైంది. భారత జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఈ టూరు షెడ్యూల్‌ను బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) తాజాగా ప్రకటించింది. బంగ్లాదేశ్ పర్యటనలో భారత జట్టు మూడు వన్డేలు,మూడు టీ20లు ఆడనుంది. టీమిండియాతో తొలి ద్వైపాక్షిక టీ20 సిరీస్‌కు బంగ్లాదేశ్ తొలిసారి ఆతిథ్యమివ్వనుంది. వన్డే, టీ20 మ్యాచ్‌లకు మీర్పూర్, ఛటోగ్రామ్ వేదికల్లో జరగనున్నాయి. ఆగస్టు 17, 20, 23 తేదీల్లో వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత ఆగస్టు 26, 29, 31 తేదీల్లో టీ20 పోరులో ఇరు జట్లు తలపడనున్నాయి. 'భారత్‌తో సిరీస్ మా హెూం క్యాలెండర్‌లో ఉత్తేజకరమైన, ఎదురుచూస్తున్న సిరీస్. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో భారత జట్టు బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది. భారత్, బంగ్లా పోరును ఇరు దేశాల అభిమానులు ఎంజాయ్ చేస్తారు.' అని బీసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిజామ్ ఉద్దీన్ చౌదరి తెలిపారు. బంగ్లా పర్యటన కోసం ఆగస్టు 13న భారత జట్టు ఢా

# సుదీర్మన్ కప్ టోర్నీకి భారత బ్యాడ్మింటన్ బృందం ఎంపిక



చైనాలో ఈ నెలలో జరిగే ప్రతిష్టాత్మక సుదీర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ టోర్నీకి భారత జట్టును బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. జట్టులో 14 మందిని ఎంపిక చేసింది. మెన్స్ సింగిల్స్‌లో లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణయ్, ఉమెన్స్ సింగిల్స్‌లో పీవీ సింధు, అనుపమ ఉపాధ్యాయ ఎంపికయ్యారు. ఆసియా చాంపియన్‌షిప్‌కు దూరమైన పురుషుల డబుల్స్ స్టార్ జంట సాత్విక్–చిరాగ్ శెట్టి తిరిగి వచ్చారు. సాత్విక్ జోడీతోపాటు హరిహరణ్–రుబాన్ కుమార్ జంట పురుషుల డబుల్స్ విభాగంలో బరిలోకి దిగనుంది. గాయత్రి గోపిచంద్–ట్రీసా జాలీ గాయం కారణంగా ఈ టోర్నీకి దూరమైంది. దీంతో యువ జంట ప్రియా–శ్రుతి మిశ్రా జంటకు భారత జట్టులో చోటు లభించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల–తనీషా, సతీశ్–ఆద్య జంటలు ప్రాతినిధ్యం వహించనున్నాయి. ఈ నెల 27 నుంచి మే 4 వరకు టోర్నీ జరగనుంది. భారత్‌ను గ్రూపు డిలో చేర్చగా కఠిన ప్రత్యర్థులను ఎదుర్కోనుంది. మాజీ చాంపియన్ ఇండోనేషియా, రెండుసార్లు రన్నరప్ డెన్మార్క్, బలమైన ఇంగ్లాండ్‌తో తలపడనుంది.



# చాహల్.. నీ టాలెంట్ మామూలుగా లేదు

## మహ్‌వశ్ పోస్ట్ వైరల్

**ఇంటర్నెట్ డెస్క్:** లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో డేటింగ్ వార్తల వేళ రేడియో జాకీ మహ్‌వశ్ చేసిన పోస్ట్ మరోసారి నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. మంగళవారం కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ బౌలర్ అద్భుతంగా రాణించిన సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం చాహల్ ను ప్రశంసిస్తూ మహ్‌వశ్ తన ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ చేసింది. అతడితో కలిసి దిగిన సెల్ఫీని షేర్ చేసిన ఆమె .. "నీ టాలెంట్ మామూలుగా లేదు. అందుకే ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా గుర్తింపు సాధించావ్. అసంభవ్..!" అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లను చాహల్, మహ్‌వశ్ కలిసి వీక్షించిన సంగతి తెలిసిందే. దీంతో వీరు ప్రేమలో ఉన్నట్లు ఊహాగానాలు మొదలవగా.. ఈ ప్రచారాన్ని వీరిద్దరూ ఖండించారు. అయితే, ఈ మధ్య చాహల్ ఆడుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లకు మహ్‌వశ్ వచ్చి గ్యాలరీలో సందడి చేస్తోంది. ఇటీవల అతడితో తీసుకున్న సెల్ఫీని పోస్ట్ చేసిన ఆమె.. "ఇది నీ వాళ్లకు అన్నివేళలా మద్దతుగా నిలుస్తూ, వారి వెనక దృఢంగా నిలుస్తున్నందుకు. నీకోసం మేమందరం ఉన్నాం" అని వ్యాఖ్య జోడించింది. దీనికి చాహల్ స్పందిస్తూ.. "మీరు నా వెన్నెముక. నేను ఎంతో ఉన్నతస్థాయిలో నిలిచేందుకు సహకరిస్తున్న మీకందరికీ కృతజ్ఞతలు" అని రాసుకొచ్చాడు. దీంతో వీరి ప్రేమ బంధం నిజమేనేమో అంటూ నెటిజన్లు గుసగుసలాడుకుంటున్నారు. ఇక, చాహల్ ఇటీవలే తన భార్య ధనశ్రీ నుంచి విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. కాగా.. మంగళవారం కోల్‌కతా –పంజాబ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చాహల్ చెలరేగి పోయాడు. తన స్పిన్ మాయాజాలంతో ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. దీంతో పంజాబ్ తన 111 పరుగుల స్వల్ప స్కోరును కాపాడుకొని సరికొత్త రికార్డు సృష్టించింది.

# టిక్‌టాక్ వల్లే యుద్ధంలో పాల్గొన్నా : చైనా పౌరుడు

**ఇంటర్నెట్‌డెస్క్:** టిక్‌టాక్ వీడియోలు చూసి ప్రేరణ పొంది రష్యా తరఫున ఉక్రెయిన్‌తో యుద్ధంలో పాల్గొన్నానని చైనా పౌరుడు వాంగ్ గ్యాంగ్జున్ పేర్కొన్నారు. రష్యా సైనికులతో కలిసి పోరాటం చేస్తున్న ఇద్దరు చైనా పౌరులను తమ దళాలు అదుపులోకి తీసుకున్నాయని ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మాస్కో సైన్యంలోకి తాను ఎలా వచ్చాననే విషయాన్ని చైనా పౌరుడు వాంగ్ గ్యాంగ్జున్ వెల్లడించాడు. తనకు సులభమైన ఉద్యోగంతో పాటు మంచి జీతం ఇస్తానని ఆశ చూపించి సైన్యంలోకి తీసుకున్నట్లు తెలిపాడు. విలేకరుల సమావేశంలో అతడు ఈ విషయాలను వెల్లడించాడు. 'చైనా కు చెందిన నేను అక్కడి పునరావాస కేంద్రంలో థెరపిస్ట్‌గా పనిచేశా. ఉద్యోగం కోల్పోయిన తర్వాత సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా గడిపా. ఆ సమయంలో ఉక్రెయిన్‌తో పోరాడుతున్న రష్యా సైనికుల గురించి వీడియోలు ఎక్కువగా టిక్‌టాక్‌లో ప్రత్యక్షమయ్యేవి. మాస్కో సైనికులు కనిపించిన తీరు చూసి మోసపోయాను. ఆ దేశానికి చెందిన రిక్రూటర్ సైన్యంలో మంచి ఉద్యోగంతో పాటు నెలకు 2వేల నుంచి 3వేల డాలర్ల వరకు (భారత కరెన్సీలో రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు పైగా) జీతం ఇస్తానని ఆశ చూపించాడు. అది నిజమేనని నమ్మి మాస్కోకు వెళ్లగా.. మొత్తం తలకిందులైంది. నా బ్యాంకు కార్డు, ఫోన్‌ను వారు స్వాధీనం చేసుకొని సైనిక శిక్షణా శిబిరానికి పంపారు. శిక్షణ తర్వాత సరిహద్దుకు తరలించారు. ఫిబ్రవరి చివరిలో ఉక్రెయిన్‌లోని దొనెట్స్క్ ప్రాంతానికి మార్చారు' అని వాంగ్ పేర్కొన్నాడు. ఇక, వాంగ్‌తో పాటు కీవ్ దళాలు బంధించిన మరో వ్యక్తి జాంగ్ రెన్బో. తాను సైతం ఇలాగే మోసపోయి సైన్యంలోకి వచ్చినట్లు తెలిపాడు.




# భారత విద్యార్థికి తప్పిన బహిష్కరణ ముప్పు

## అమెరికా వీసా రద్దు కేసు



**ఇంటర్నెట్‌డెస్క్:** వీసా రద్దు కేసులో ట్రంప్ ప్రభుత్వం భారతీయ విద్యార్థిని బహిష్కరించకుండా అమెరికా న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న కఠిన వలస విధానాలు అమెరికా లో నివసిస్తోన్న విదేశీయుల్లో గుబులు పుట్టిస్తున్నాయి. కొన్నిసార్లు తమ వీసాలు రద్దయిన సంగతి కూడా విద్యార్థులకు తెలియని పరిస్థితి నెలకొంది. ఈతరహాలో ఒక భారతీయ విద్యార్థి వీసా రద్దు కాగా.. అతడికి ఫెడరల్ కోర్టు నుంచి ఊరట లభించింది. 21 ఏళ్ల భారతీయ విద్యార్థి క్రిష్‌లాల్ ఐసర్‌దాసానీ.. విస్కాన్సిన్–మాడిసన్ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. వచ్చే నెలలో తన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకోనున్నాడు. ఇలాంటి సమయంలో ఏప్రిల్ 4న అతడి ఎఫ్–1 విద్యార్థి వీసా రద్దయింది. స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్స్ ప్రోగ్రామ్డే టాబేస్‌లో వివరాలు తొలగించారు. దాంతో క్రిష్‌లాల్ స్థానిక న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. "ఈ తొలగింపునకు ముందు అతడికి ఎలాంటి హెచ్చరిక చేయలేదు. వివరణ ఇవ్వడానికి కానీ, ఒకవేళ తప్పు చేసి ఉంటే దానిని సరిదిద్దుకోవడానికి కానీ ఎలాంటి అవకాశం ఇవ్వలేదు" అని విచారణ సందర్భంగా బాధితుడి న్యాయవాది కోర్టుకు వివరించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఆ భారతీయ విద్యార్థిని బహిష్కరించకుండా ఉత్తర్వులు వెలువరించారు. వీసా రద్దు చేయకుండా, అతడిని నిర్బంధించకుండా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌లాండ్ సెక్యూరిటీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గతేడాది నవంబరులో క్రిష్‌లాల్‌ను అమెరికా పోలీసులు అరెస్టు చేశారు. ఓ బార్ బయట రెండు వర్గాల మధ్య గొడవలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే, అనంతరం అతడిపై అభియోగాలు మోపేందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. దీంతో పోలీసులు అతడిని వదిలిపెట్టారు. ఈ క్రమంలోనే అతడి వీసా రద్దవ్వడం గమనార్హం. ఎఫ్–1 వీసా అనేది నాన్–ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్ టైమ్ విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది.

అగ్రరాజ్యంలోని విద్యా సంస్థలు ఏటా రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు– డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా వెళ్తుంటారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, For advertisements (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.